


**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 39

సహర్
ఉ॥ 04 : 52

## పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనే అగ్రస్థానం



**పంచాయితీల పరిధిలో 6 కోట్ల 92 లక్షల వసూల్**

సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త : వసూళ్లలో రాజన్న సిరిసిల్ల జిల్లా టాప్‌లో ఉంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే పన్నులు వసూలు చేయడంలో జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. గ్రామ పంచాయితీలలో ఆస్తి పన్ను వసూళ్లలో జిల్లా

16లో..


# కరీంనగర్ వార్త




కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం I ఏప్రిల్ 2024 16 పేజీలు


## సారా మత్తులో సంసారాలు చిత్తు

- పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా
- తాండాల నుంచి పట్టణాల వరకు జోరుగా విక్రయాలు
- మామూళ్ళ మత్తులో సిబ్బంది

**ఇబ్రహీంపట్నం, మార్చి 31, ప్రభాతవార్త:** మండలంలోని పల్లెలు, మారుమూల తండాల్లో మళ్ళీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నాలుగా స్తబ్దంగా ఉన్న గుడుంబా తయారీ మళ్ళీ పుంజుకుంటోంది. మండలంలో గుడుంబా తయారీదారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటు సారా వైపు మొగ్గుతున్నట్లు తెలుస్తోంది.





2వ పేజీలో...

## శిలాఫలకానికి ఏడు సంవత్సరాలు





2లో..

- ఏండ్లు గడుస్తున్నా సుందరగిరి జీపీ బిల్డింగ్ నిర్మాణం పెండింగేనా
- ఇతర గ్రామాల బిల్డింగ్‌ల నిర్మాణాలు, ప్రారంభోత్సవాలు కూడా పూర్తి

చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామ పంచాయతీ నూతన కార్యాలయం భవన నిర్మాణం నిమిత్తం 2017వ సంవత్సరంలో ఆర్భాటంగా శిలా ఫలకం వేసి తూతూ మంత్రంగా మొదలుపెట్టారు. పాత భవనం ఉండగా మరో కొత్త భవన నిర్మాణానికి శిలాఫలకం వేసినప్పటి నుండి ఇప్పటి వరకు ఇద్దరు సర్పంచ్‌లు మారారు.

## కాళ్లు మొక్కినా కనికరించని ఖాకీలు

- తనపై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు
- వీపుపై తగిలిన దెబ్బలు చూపించాలని కోరిన పోలీసులు
- మహిళా కానిస్టేబుల్‌కి మాత్రమే చూపిస్తానన్న బాధితురాలు
- పోలీసుల తీరుపై విలేకరుల ముందు వాపోయిన బాధిత మహిళ



2లో..

చందుర్తి, ప్రభాతవార్త: అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి వారం గడిచిన పట్టించుకోవడం లేదని, బాధిత మహిళ కాళ్లు మొక్కినా ఖాకీలు కనికరించడం లేదని వాపోయింది. ఆదివారం చందుర్తి విలేకరుల ఎదుట తమ గోడును వెల్లిబుచ్చింది. బాధితురాలు కట్కూరి లక్ష్మి కథనం ప్రకారం చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లె గ్రామంలో పైపులకు మరమ్మత్తులు చేస్తున్న సమయంలో లక్ష్మి అనే మహిళ ఇంటికి ఉన్న నల్లా పైపు కనెక్షన్ ఊడిపోయింది.

## అన్నదాతను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పంట ఎండి నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి
- మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి
- ముగిసిన 36గంటల రైతు నిరసన దీక్ష



16లో..

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి..

సిఈవో మూగ జయశ్రీ



16లో..

# సారా మత్తులో సంసారాలు చిత్తు

మొదటి పేజీ తరువాయి

### మామూళ్ళ మత్తులో సంబంధిత శాఖ

గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు గుడుంబా నియంత్రణ మూలాలపై దృష్టి పెట్టకుండా అడపాదడప దాడులు చేస్తూ మామూళ్ళ మత్తులో జోగుతూ అమ్మకందారులకు అండగా నిలిస్తున్నారన విమర్శలు వస్తునానయి. దీంతో మూడు పూలు ఆరు కాయలుగా నాటుసారా తయారీ కేంద్రాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు రాష్ట్ర ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలను అమలు చేసింది. అయినప్పటికీ కొందు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెల్లో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది.

### జోరుగా నాటు సారా తయారీ

ఇబ్రహీంపట్నం మండలంలో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరలో లభించే గుడుంబా వైపు కూలీ నాలీ చేసుకునే వారు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లోనూ సారాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలో వివిధ ప్రాంతాల్లో సారా విచ్చలవిడిగా తయారవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తునానరు. ఇబ్రహీంపట్నం మండలంలో గ్రామాల్లో, అటవీ ప్రాంతాల్లో గుడుంబా తయారీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ద్విచక్ర వాహనాలపై ఇతర గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్దఎత్తున తయారు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వ తయారీకి అడ్డుకట్ట వేయడానికి బెల్లం సరఫరాను నిషేధించింది. నాటు సార అక్రమ రవాణాకు అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో మండలంలో తిరిగి సారాయి గుప్పుమంటోంది. కొందరు తమ కోసం ఇప్పుడువ్వుతో మేలి రకం సారా తయారు చేసుకుని తాగుతుండగా, మరికొందరు ఇప్పుడువ్వుతో పాటు బెల్లం, కుళ్లిన పండ్లు, ఇతర మత్తు పదార్థాలతో గుడుంబా తయారు చేసి దందా సాగిస్తున్నారు. మందుబాబులు నాటుసారావైపు మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం నాటు సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో నాటు సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచించాల్సి వస్తోంది. చీప్ లిక్కర్ క్వాటర్ మద్యం కొనాలన్నా రూ. 100కు పైగానే ఖర్చువుతుంది. దింతోనే తక్కువ ధరలో దొరుకుతున్న నాటు సారా తాగేందుకు మందు బాబులు మొగ్గు చూపుతుననఆరు. పేదలు, కూలీలు నివసించే పలు గ్రామాల్లో గుడుంబా, సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అలాగే ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పటు, మండలాల్లోని తిమ్మాపూర్ తాండా, ఎర్రపూర్ తాండా, వేములకుర్తి, ఎర్రపూర్ తాండ, భర్రీపూర్, మూలరాంపూర్‌తోపాడు పలు గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. రోజువారి కూలీ పనులుల చేసుకుని బతికేవారు చాలా మంది నాటు సారాను తాగుతున్నట్లు సమాచారం.

### నిషేధిత గుడుంబాపై నిఘా కరువు

నిషేదిత గుడుంబాపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబందిత శాఖ అధికారులు దృష్టిసారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తూ కొందరూ. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు నాయవాత్రపు దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై కంటి తడుపు దాడులు నిర్వహిస్తున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒక చోట దాడులు నిర్వహిస్తూ, దాడులు నిర్వహించే సమయంలో అదే శాఖలో ఉన్న కొందరు సమాచారం అందించి సారా తయారీదారులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వినిసిస్తున్నాయి. కిందిస్థాయి సిబ్బందని పక్కనపెట్టి ఉన్నత అధికారులు నాటు సారాపై దృష్టి సారించి దాడులు నిర్వహిస్తే మండలం నాటు సారా రూపుమాపవచ్చు అనే వాదనలు సైతం బలంగా వినిపిస్తున్నాయి.

# ఈ శిలాఫలకానికి ఏడు సంవత్సరాలు...

మొదటి పేజీ తరువాయి

కానీ బిల్డింగ్ నిర్మాణం మాత్రం పూర్తి చేయలేకపోయారు. కేవలం స్లాబ్ వరకు నిర్మాణం చేసి దాదాపు 14 లక్షల రూపాయల ? వరకు చేసిన నిర్మాణానికి బిల్లు తీసుకున్నట్లు సమాచారం. అసలు అక్కడ 14 లక్షల రూపాయల నిర్మాణం జరిగిందా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బిల్డింగ్ ఎందుకు నత్త నడకన నిర్మాణం కొనసాగుతుందని, స్లాబ్ వరకు వచ్చి ఎందుకు ఆగిపోయిందని, దీనికి కారకులు, సూత్రదారులు, పాత్రదారులు ఎవరని ? ఏడు సంవత్సరాలు గడుస్తున్నా, ప్రభుత్వాలు సైతం మారుతున్నా ప్రజాపాలకులకు పట్టింపు లేకపోవడం దౌర్భాగ్యం అని అంటున్నారు. ఇదే నిర్మాణం సమయంలో మొదలైన ఇతర గ్రామాల పంచాయితీ కార్యాలయ నూతన భవనాల మంజూరీలు, నిర్మాణాలు సైతం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవ పండగలు కూడా జరుపుకున్నారు. కానీ సుందరగిరి గ్రామపంచాయితీ భవన నిర్మాణం మాత్రం ఆదిలోనే ఆగిపోయింది. చిగురుమామిడి మండల అభివృద్ధి చేశాము అని గర్వంగా చెప్పుకునే ఉన్నత ప్రజా ప్రతినిధులు ఈ జీపీ నిర్మాణం పూర్తి చేయించడంలో ఎందుకు చొరవ చూపించ లేకపోతున్నారని గ్రామస్తులు అడుగుతున్నారు. సంబధిత శాఖ అధికారులు కూడా మౌనం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదని గ్రామస్తులు అంటున్నారు. కనీసం ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే అసంపూర్తిగా ఉన్న సుందరగిరి జీపీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కాళ్లు మొక్కినా కనికరించని ఖాకీలు

మొదటి పేజీ తరువాయి

పైపులైన్ మరమ్మత్తులను పూర్తి చేసి ఎడ్ల రాజేందర్, తుప్పతి పర్వ రాములు, కట్కూరి భూమయ్య అనే ముగ్గురు పంచాయతీ కార్మికులు గుంతలను పూడ్చుతున్న సమయంలోనే అక్కడ పని చేస్తున్న రాజేందర్ అనే పంచాయతీ కార్మికున్ని తమకు నల్లా నీళ్ల రావడం లేదని, తమ కనెక్షన్‌ను మరమ్మత్తు చేయించుకునే వరకు గుంత పూడ్చవద్దని కోరడంతో పంచాయతీ కార్మికునిగా పని చేస్తున్న ఆమె మరది కట్కూరి భూమయ్య ఆవేశానికిలోనైనా అక్కడే ఉన్న కొబ్బరి మట్టతో వీపులో దాడి చేశారు. దీంతో బాధిత మహిళ లక్ష్మి 24వ తేదీన చందుర్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి రాణాతో ఫిర్యాదు చేసి ఇంటి దారి పట్టింది. వారం రోజులుగా పట్టించుకోవడం లేదని వాపోయింది. న్యాయం చేయాల్సిన పోలీసులు పట్టించుకోకపోవడంతో నాకు దిక్కెవరూ అంటూ ఆ మహిళ రోధించిన తీరు అక్కడున్న వారి హృదయాలను కలిచి వేసింది. కట్టుకున్న భార్య రాఘయ్య కరోనాతో మృతి చెందాడని, నన్ను చూసుకునే దిక్కులేరని, నా మరిదితో నాకు ఎన్ని రోజులున్న ప్రాణ భయం ఉందని వాపోయింది. గతేడాది క్రితం దాడి చేస్తే ఇదే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని, అప్పుడు తమ జోలికి రానని పోలీసుల ముందు ఒప్పుకొని మళ్లీ ఇప్పుడు తరుచూ వేధిస్తూ, గొడవలకు దిగుతున్నాడని ఆమె వాపోయింది. ఇదే విషయమై చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్‌ను వివరణ కోరగా, కేసు విచారణలో ఉందని అన్నారు.

# సహకార పరపతి సంఘం బలోపేతానికి కృషిచేస్తా

### కాపులు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో ఎదగాలి

### సహకార పరపతి సంఘం అధ్యక్షుడు సిహెచ్. బిక్షపతి

*ములుగు, మార్చి 31, ప్రభాతవార్త :*



శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతనిప్పుల బిక్షపతి, సుంకరి రవీందర్ అన్నారు. ములుగు మండల కేంద్రంలో శ్రీ మున్నూరు కాపు పరపతి సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం తాత్కాలిక అధ్యక్షులు సత్తు రామ నాథం అధ్యక్షతన ఆదివారం గట్టమ్మ సమీపంలోని బండారి హరినాథం ఫాం హౌస్‌లో జరిగింది. ఈ సమావేశంలో శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి, ఉపాధ్యక్షులుగా జయకర్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి రవీందర్, కోశాధికారిగా తోట తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా గందె శ్రీను, డైరెక్టర్‌లుగా అనుమల సురేష్, శ్రీలం వేణు, ఆకుల రాజు, గందె మధు, ఎడ్ల రాజ్ కుమార్, గంధం విజేందర్, ఆడిట్ సభ్యులుగా ఎడ్ల సంపత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఈ సమావేశంలో కాపు సంఘం సభ్యుడు సిరికొండ బలరాం బిజ్జెపి



ములుగుజిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శ్రీ బాలాజీ మున్నూరు కాపు పరపతి సంఘం హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. 96 మంది సంఘ సభ్యులు పాల్గొన్న సమావేశంలో సంఘం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పరపతి సంఘం అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి మాట్లాడుతూ కాపు పరపతి సంఘం సభ్యుల అభ్యున్నతికి పాటుపడతానని తెలిపారు. కాపు సంఘం సభ్యులు ఐక్యతతో ఉండాలని, సమస్యల సాధనలో ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మున్నూరు కాపులు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందాలని బిక్షపతి పిలుపునిచ్చారు. తనపై ఎంతో నమ్మకంతో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి పనిలో కొత్తగూడ 14వ ర్యాంక్,

## మహబూబాబాద్ జిల్లా లో మొదటి ర్యాంక్ సాధించిన కొత్తగూడ మండలం

*కొత్తగూడ మార్చి 31 ప్రభాతవార్త*

మహాత్మగాంధీ ఉపాధి హామి పథకంలో భాగంగా కూలీలు బతుకు దెరువు కొరకు గ్రామాలను వదిలి వేరేచోట పనిచేసేందుకు వెళ్ల కుండా ఉండేందుకే ఈ ఉపాధి హామిద్వారా ప్రభుత్వాలు అన్ని విధాల పనిచేం యస్తూన్న క్రమంలో కొత్తగూడ మండలం ఉపాధి హామీ పని చేయించుట్లో తెలంగాణ రాష్ట్రంలో నే 14వ ర్యాంక్ పొందిందని,మహబూబాబాద్ జిల్లా లోనే మొదటి స్థాయి దక్కించు కున్నదున ఉపాధి హామీ కుటుంబ సభ్యులకు మరియు పై అధికారుల సహకారంతో ఈ ర్యాంక్ సాధించడం జరిగిందని ఇంక నుండి రాష్ట్రం లోనే మొదటి ర్యాంక్ సాధించే దిశగా కష్టపడి మంచి పేరు తీసుకొస్తామని ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మండల అధ్యక్షులు దనసరి శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి మద్దెల వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు సంగి సోములు,కోశధికారి గదారి ఉపేందర్ లు కొత్తగూడ మండల ఉపాధి కూలీ కుటుంబాలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.



# సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో అధికారుల పర్యావేక్షణ శూన్యం

*కొత్తగూడ మార్చి 31 ప్రభాతవార్త*

కొత్తగూడ ,గంగారం మండలాల్లో గత నెల రోజులుగా వివిధ గ్రామాల్లో పంచాయితీ రాజ్ శాఖ,ఐటీడీఏ ద్వారా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణంలో ఎలాంటి నాణ్యత పాటించకుండా అధికారుల పర్యావేక్షణ లేకుండా ఆయా శాఖ అధికారుల పర్యావేక్షణ లేకుండా ఆయా శాఖ అధికారులు.సదురు కాంట్రాక్టర్లు కుమ్మకై ఏజెన్సీ ప్రాంతం ఇష్టా రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా సీసీ దోపిడి కి పూనుకుంటూన్నారని తుడుందెబ్బ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఇష్టా రాజ్యదోపిడి కి పూనుకుంటూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు.రెడ్ మిక్స్ సరఫరా దారులతో కలిసి నాణ్యత లేని మెటీరియల్ ను అధిక పనులు అప్ప జెప్పి అధికార పార్టీ నాయకులు దోపిడి చేస్తున్నారని అన్నారు.ఇట్టి విషయం పై సంబందిత మంత్రి దృష్టికి తీసుకెళ్లగా విచారణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుంజ నర్సింగారావు,సిద్దబోయిన లక్ష్మినారాయణ,ఈక అశోక్,పవన్ పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా శ్రీనివాస్

*చిన్నగూడూరు,మార్చి 31,ప్రభాతవార్త*

మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా గాడిపల్లి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని విలేఖరుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విలేఖరులు గంధసిరి శ్రీపాల్, భూపతి కాశయ్య, శ్రీరాం సాంబయ్య, గండి ప్రవీణ్, గాడిపల్లి సతీష్, గుర్రం నరేష్, బోయిని నరేందర్, దుంపల శ్రీను, గంగాధరి అనిల్, గునిగంటి మహేష్, ఆంగోతు చందులాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**చదువుతో సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు**

**సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్**




**మానకొండూర్, ప్రభాతవార్త:** విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధి రోహించాలని, చదువుతో సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చని సైకాలజిస్ట్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలోని కస్తూర్బా బాలకల పాఠశాలలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమన్నారు. శాస్త్రీయ ప్రణాళిక పునస్సరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని తెలిపారు. విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించు కోవాలన్నారు. చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైన ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగ పరుచు కోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. తాత్కాలికమైన సమస్యల వల్ల శాశ్వతమైన జీవితానికి చరమాంకం పాడవద్దని, ఆత్మహత్యలకు చేరువ కావద్దని తెలిపారు. జీవితంలో మనం కనే కలలు మరియు లక్ష్యాలకు గల సంబంధాన్ని సోదాహరణంగా వివరించారు. అనంతరం సాఫ్ట్వేర్ ఇంజనీర్ సుంకా చందు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత వివిధ రంగాల్లో ఉన్న కోర్సుల వివరాలు, ఉపాధి అవకాశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఉపాధ్యాయ బృందం ప్రసన్న, శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే నడక నిత్య జీవితంలో భాగం కావాలి

**జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి పాల్గొని మాట్లాడుతూ వాకర్స్ అందరూ అసోసియేషన్‌గా ఏర్పడడం అభినంద నీయమని, పట్టణంలో వాకింగ్ చేసే వారి సంఖ్య పెరగాలని అప్పుడే రోగాలు ధరిచేరవన్నారు.వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తామని పేర్కొన్నారు.అంతకుముందు నూతనంగా,ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు,వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శిగా కొత్త ప్రభాకర్,ఉపాధ్యక్షుడిగా గాడిపల్లి చంద్రశేఖర్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సల్ల లక్ష్మణ్, గాలిపల్లి విఠల్,కోశాధికారిగా కమటాల సునీల్,కార్యవర్గ సభ్యులు గా ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముకునూరి జితేందర్‌రావు, ఎన్నికల అధికారులు వేణు, విజయ్, మల్లారెడ్డి, నాయకులు తోగిటి గంగాధర్,కొతకొండ అంజయ్య, ప్రసాద్‌రావు, శ్రీనివాస్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్‌లో ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి

**మహిళలతో చిట్‌చాట్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** మార్నింగ్ వాక్‌లో చిన్నారులు మహిళలతో చిట్‌చాట్ చేసిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి.నిజామాబాద్ పట్టణంలో ఆదివారం ఉదయం సమయంలో జీవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం.పట్టణంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో వాకర్స్‌తో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. మార్నింగ్ వాక్‌లో చిన్నారులు మహిళలతో చిట్‌చాట్ చేశారు.యువతతో శేటిల్ క్రికెటర్ ఆడార,పలు అంశాలపై,విశయాలు తెలుసుకొని,అనేక విషయాలపై చర్చించారు.జీవన్‌రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో ఆదివారం ఎండి. సలీం కు చెందిన అమిర స్విమ్మింగ్ పూల్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, భోగం వెంకటేష్, కసుబోజుల వెంకన్న, ఎండి. జామీర్, ఎగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండల కేంద్రంలో మల్యాల గ్రామానికి చెందిన వెళ్లే రహదారిలో ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో గుగులోత్ నాగరాజు అనే యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వేములవాడ నుంచి మానాలకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి కింద పడటంతో గాయాలయ్యాయి. గాయపడ్డ నాగరాజును 108 అంబులెన్స్‌లో వేములవాడ ఆసుపత్రికి తరలించారు. నాగరాజు తలకు తీవ్ర గాయాలు అయినట్లు 108 సిబ్బంది తెలిపారు. సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ సందర్శించారు.

## తప్పించుకుని పోయిన బాలుడిని తండ్రికి అప్పగించిన సిఐ



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో తప్పించుకుని పోయిన బాలుడిని జమ్మికుంట సిఐ వరగంటి బాలుడిని వెతికి పట్టుకుని తండ్రికి అప్పగించారు. జమ్మికుంట సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఉషన్నపల్లి గ్రామానికి చెందిన నాగరెడ్డి సంజీవ్ (36) కుమారుడు నాగరెడ్డి అక్షయ్ కుమార్ (17) వరంగల్ నుండి మధ్యాహ్నం రెండు గంటలకు బైక్ పై బయలుదేరి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి వచ్చి బండి ఆపి తండ్రి వాటర్ బాటిల్ తెచ్చే లోగా తండ్రికి చెప్పకుండా అక్కడి నుండి బాలుడు కనిపించకుండా ఏటో వెళ్ళిపోయాడు. తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ రవికి తెలుపగా వెంటనే సిఐ క్రైం టీం ను అప్రమత్తం చేసి వంపించగా రాత్రి 7.30 గంటలకు బాబు దొరికాడని, తప్పిపోయిన 17 సంవత్సరాల బాబును వెతికి తండ్రికి అప్పగించారు.

# నేరాలు-దారుణాలు

## ఆటో ఢీకొని ఓ వ్యక్తి మృతి..

*తంగళ్ళపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:-*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆటో ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ద్విచక్ర వాహన దారున్ని మండల కేంద్రంలోని రామాలయం గుడి సమీపంలో గుర్తుతెలియని ఆటో ఢీకొట్టడంతో సిరిసిల్ల పట్టణానికి చెందిన బోడ సురేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికులు గమనించి క్షతగాత్రుని హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సురేష్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య ఉమా, కుమారుడు శ్రీ హర్షిత్‌లు ఉన్నారు.

## ఓ గ్రామంలో మహిళా గ్రూప్‌లో డబ్బులు మాయం, రికవరీ ?

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని కొన్ని గ్రామాల్లో మహిళా సంఘాల గ్రూపులకు చెందిన లీడర్లు సదరు సభ్యుల డబ్బులు, లోన్లు, పొదుపు వంటి డబ్బులను గుట్టు చప్పుడు కాకుండా యథేచ్ఛగా వాడుకుంటున్నారు. ఇప్పటికే రెండు గ్రామాల్లో మహిళా సంఘాల డబ్బులు తిన్న విషయం తెలిసిందే. కొన్నింటిని మాత్రం రికవరీ చేయగా, మరో కొంత రికవరీ చేయాల్సి ఉన్నది. రెండు గ్రామాలతో బాటు తాజాగా మరో గ్రామంలో కూడా ఇటీవల సంఘ లీడర్ డబ్బులు వాడుకున్నట్లు బ్యాంకు ద్వారా మహిళా సభ్యులు తెలుసుకున్నారు. వెంటనే ఐకెపి అధికారులకు ఇట్టి సమాచారం అందించిన తర్వాత వారు రికవరీకి రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. దాదాపు మూడు లక్షల రూపాయల రికవరీ కూడా గుట్టు చప్పుడు కాకుండా పూర్తి చేశారనే గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇలా ఒక్క గ్రూపులో జరిగిన ఈ తతంగం ఇంకా ఇతర గ్రూపుల్లో కూడా ఏమైనా ఉన్నాయో అని మహిళలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. సదరు గ్రామంలో దాదాపు 30వరకు మహిళా సంఘాల గ్రూపులు ఉన్నట్లు తెలిసింది. ఇలా ఒక్కో గ్రామంలో మహిళా సంఘాల్లో జరుగుతున్న ఈ తతంగంపై సంబంధిత శాఖ అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఆంజనేయులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఇసుకల ఆంజనేయులు ఎన్నికైనట్లు ఆదివారం తెలిపారు. మానకొండూర్ కేంద్రంలో యువజన సంఘ అంధ్వర్యంలో సమావేశం నిర్వహించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతనంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గ్రామశాఖ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా కొండ్ర సురేష్, ఉపాధ్యక్షుడిగా పోగుల మహేందర్, గంజి శ్రీనివాస్, కార్యదర్శి ఆరెల్లి సుమన్, పల్లం సంతోష్, కుమార్, రమాగిరి రాజు, కవిత నియమించినట్లు తెలిపారు. మా నియమకానికి సహకరించిన గ్రామదళిత సంఘం నాయకులకు కృతజ్ఞతలు ఆంజనేయులు, సురేష్ తెలిపారు.

## ఉరివేసుకొని ఆత్మహత్య

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్‌కు చెందిన గొర్రె లలిత (50) అనే మహిళ ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ముస్తాబాద్ ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి తెలిపారు. మానసిక సమస్యలతో బాధ పడుతున్న ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె భర్త గొర్రె కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

# ముందు ఇంటి రైతుల గోస పట్టించుకోండి




**పాలకుర్తి, ప్రభాత వార్త:**

ముందు ఇంటి రైతుల సమస్యను పరిష్కరించి మిగతా రైతుల కోసం పోరాడితే బాగుంటుందని పాలకుర్తి మాజీ సర్పంచ్ దుర్గం జగన్ స్థానిక కాంగ్రెస్ నాయకులకు సూచించారు. గత కొద్ది రోజుల నుండి పాలకుర్తి రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పొలాలన్ని ఎండిపోతున్నాయని, చెరువు అడుగంటే పరిస్థితికి వచ్చిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది రైతులతో కలిసి ఆయన ఆదివారం పక్క గ్రామానికి చెందిన రైతులు కాలువ నీటిని మళ్ళించిన స్థలానికి వెళ్ళి నిరసన వ్యక్తం చేశారు. కష్టపడ్డ రైతులకు పంట చేతికొచ్చే చివరి దశలో నీరందక బాధపడుతుంటే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రైతుల గోస పట్టించుకోవడం లేదని ఆరోపించారు.



ముందు పాలకుర్తి గ్రామానికి చెందిన సొంత రైతులకు నీళ్ళు అందేలా చూడాలని, ఇది మీ బాధ్యత కాదా అని ఆయన గ్రామానికి చెందిన కొంత మంది కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి రైతులకు నీళ్ల అందే విధంగా చూడాలని జగన్ వారికి సూచించారు. మరోవైపు త్వరలోనే గ్రామానికి చెందిన రైతులందరూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మాదాసు సతీష్, రైతులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు నీరు అందించిన ఎమ్మెల్యేకు సత్కారం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం చొప్పదండి నియోజకవర్గంలోని పంట పొలాలకు నీరు అందించి రైతులను ఆదుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్యాంప్ ఆఫీస్ లో యువజన కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబోకే అందజేసి ప్రజల పక్షాన, రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రైతుల పంట పొలాలకు నీరు అందించాలని చొప్పదండి నియోజకవర్గంలో ఏ ఒక్క పంట పొలం ఎండకూడదని ప్రత్యేక చొరవ తీసుకుని సిఎం రేవంత్ రెడ్డితో, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నీటిని విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయంతో రైతులు మెలకువలు పాటించాలి

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులు మట్టి నమూనా సేకరించే విధానం పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు పరశురాములు శేఖర్, పూదూరు దేవయ్య, లక్కం తిరుపతి, లచ్చయ్య, భాస్కర్, వినయ్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు దివ్య, రచన, విక్షిత, మానస, శ్రీజ లు పాల్గొన్నారు.

## అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

**ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికావద్దు**

**చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

**గంగాధర,ప్రభాతవార్త.**



కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అని, రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండలం గాయత్రిపంపు హౌజ్ ద్వారా వరుదకాలువకు నీటి విడుదల సందర్బంగా మాట్లాడుతూ ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికావద్దని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కరెంటు బిల్లులు చెల్లించకపోవడంతో విధ్యుత్‌శాఖ పంప్‌హౌజ్‌లకు విధ్యుత్ సరఫర నిలిపి వేశారని ,రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబదిత అధికారులతో మాట్లాడి కరెంటు సమస్యను పరిస్కరించినట్లు తెలిపారు.గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి పంట నష్టపరిహారం అందించలేదని గుర్తుచేశారు. రైతులు గత మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి నష్టపరిహారం అడిగితే రాళ్లవాన పడి నష్టపోయాం అనుకోవాలని చెప్పినట్లు విమర్శించారు. అందుకుగాను దర్నా చేసే హక్కు కోల్పోయారని అన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించి రైతులను కాపాడుకుంటామని అన్నారు.వరుదకాలువకు నీటి విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,భారీనీటిపారుదల శాఖమంత్రి ఉతమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వరుదకాలువకు నీరు విడుదల చేయాలంటూ రైతులతో బిఆర్ఎస్ దర్నా

**గంగాధర,ప్రభాతవార్త**



వరి పంట చివరి దశలో ఎండిపోతుందని వరద కాలువకు నీరు అందించి రైతులను ఆదుకోవాలంటూ గంగాధర మండలంలోని కురిక్యాల వరదకాలువ బ్రిడ్జి వద్ద అదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆద్వర్యంలో రైతులు,బిఆర్ఎస్ నాయకులతో కలిసి దర్నా రస్తారోకో నిర్వహించారు. రైతుల పంటల ఎండుతున్న కాంగ్రేస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గత ప్రభుత్వం హాయంలో చివరి మడి వరకు నీరు అందించామని అన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పంటలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేను అదుపులోనికి తీసుకొని దర్నా విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బిఆర్నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**వరుదకాలువకు నీటి విడుదల బారాస విజయం**

వరుదకాలువకు నీరు విడుదల చేయలంటూ రైతులతో కలిసి బిఆర్ఎస్ ఆద్వర్యంలో రోడ్డుపై దర్నా చేయడంతో వెంటనే కాంగ్రేస్ ప్రభుత్వం దిగి వచ్చి నీటి విడుదల చేసిందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఇక నైన ప్రజల సమస్యలను పట్టించుకొని ఇచ్చిన హామిలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు.

## ట్రేటా అధ్యక్షునిగా రవి శంకర్

**కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త**



తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో కోరుట్ల శాఖ అధ్యక్షునిగా ఎన్.రవిశంకర్, గౌరవాధ్యక్షునిగా మేడి కిషన్, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్‌రావు, కోశాధికారిగా కాంతారావు, ఉపాధ్యక్షులుగా నర్స య్య, వెంకటేశ్వర్లు, అదనపు కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శులుగా రాంచంద్రం, వహీద్, కార్యవర్గ సభ్యులుగా రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్, నాగరాజు, అక్బర్‌అలీ, మూర్తి, మురళి, రవీందర్, ఆంజనేయులు, రుద్ర మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ లక్ష్మీనారాయణ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హమీద్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలకుర్తి ఎంపిపి పై అవిశ్వాసం

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

పాలకుర్తి ఎంపిపి అనసూర్య రామిరెడ్డి పై నేడు అవిశ్వాస సమావేశాన్ని అధికారులు నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డివో అధ్యక్షతన సమావేశం జరగనున్నది. సమావేశానికి హాజరుకావాలని గత పది రోజుల క్రితమే ఎంపిటిసిలకు సమాచారాన్ని ఇచ్చారు. మొత్తం 11 మంది ఎంపిటిసిలకు గాను ఇద్దరి పైన అనర్హత వేటు పడడంతో తొమ్మిది మంది మనుగడలో ఉన్నారు. గత రెండు నెలల క్రితమే అవిశ్వాసం కసరత్తు జరిగినప్పటికి ఎంపిపి కోర్టుకు వెళ్ళడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. తాజాగా కోర్టు స్టే ఎత్తివేయడంతో మళ్ళీ అవిశ్వాసం వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్న కాంగ్రెస్ నాయకుడు ఒకరు ఎలాగైనా అవిశ్వాసం నెగ్గే విధంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. తనకు మద్ధతిస్తున్న ఎంపిటిసిల అందరితో ఆయన టచ్ లో ఉన్నారు. మరి నేడు జరిగే ఈ సమావేశానికి అందరూ హాజరు అవుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఆసక్తికర విషయం ఏమిటంటే ఈ అవిశ్వాసం నెగ్గి సదరు నాయకుడు ఎంపిపి కావడం ఇష్టం లేని సొంత పార్టీ నాయకులే అవిశ్వాసం నెగ్గకుండా తమదైనా ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

**మీడియాకు నో సమాచారం....**

మండల వ్యాప్తంగా అవిశ్వాసం వ్యవహారం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారినప్పటికి ఈ వ్యవహారాన్ని కో ఆర్డినేట్ చేయాల్సి న మండల ఎంపిడివో అధికారులు మాత్రం నిమ్మకు నీరెతిన్నట్లు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. మీడియాకు సమాచారం ఇవ్వడానికి కూడా అధికారులు మీనామేశాలు లెక్కించడం గమనార్హం.

## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడి తీవ్ర గాయాలు

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల గ్రామానికి చెందిన గట్టు స్వామి గౌడ్ జీవనోపాధి కోసం వృత్తిరీత్యా రోజులాగే కొమిర శివారులో ఉన్న తాటిచెట్టు ఎక్కి దిగే క్రమంలో మోకు జారి కిందపడ్డాడు. వెంటనే గమనించిన తోటి గీత కార్మికులు ప్రథమ చికిత్స కొరకు కరీంనగర్ లోని అపెక్స్ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో డాక్టర్ వైద్యం చేసి పక్కటెముకలు విరిగాయాని తెలిపారు. రెక్కడితే గాని డొక్కడని స్వామి, పని చేస్తేనే వారి జీవనోపాధి గడుస్తుందని, ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడ్డ స్వామిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గీత కార్మికులు కోరారు.

జగిత్యాల వార్త

# లొత్తునూర్‌లో ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

గొల్లపల్లి, ప్రభాతవార్త : ప్రపంచ వ్యాప్తంగా ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలోని గుడ్ న్యూస్ చర్చిలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు యొక్క పునరుత్థానాన్ని పురస్కరించుకొని ఆయన మరణించి తిరిగి లేచిన దినంగా భావించి క్రైస్తవులు బైబిల్ చదువుతూ, పాడుతూ, ఏసుక్రీస్తును ఆరాధించారు. ఈ సందర్భంగా లొత్తునూర్ పాస్టర్ ఓ.డేవిడ్ మాట్లాడుతూ యేసుక్రీస్తు సర్వ మానవాళి కోసం రక్తం కార్చి అందరి పాపాలను కడిగివేశాడని, ఆయనను



నమ్మి విశ్వసించినవారిని మోక్షం చేర్చుకుం టాడని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొని భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యం, సురేష్, రవి, తిమోతీ, జాన్‌పాల్, జీవిపాల్, యోవెల్, జేమ్స్, జాషువా, క్రైస్తవ సంఘ పెద్దలు, అగ్గిమల్ల, రాఘవపట్నం ,శెకల్ల, పాశిగామ, బొంకూర్, బీరుసాని, తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని యేసుక్రీస్తును ఆరాధించారు.

## ఆర్యవైశ్య సమావేశంలో పాల్గొన్న జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ రోడ్‌లో ఆర్యవైశ్య జిల్లా స్థాయి సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆర్యవైశ్య సంఘ సభ్యులు నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులు పాల్గొన్నారు.

## వాసవిమాత ఆలయంలో లక్ష్మి గణపతి హోమం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. వాసవిమాత అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ఉదయం అభిషేకం, హోమం నిర్వహించి అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించారు. అమ్మవారి అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం లక్ష్మి గణపతి హోమంలో మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. వాసవిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడిపంటలు సమృద్ధిగా పండి అందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. వైశ్య సంఘం మండల,పట్టణ అధ్యక్షులు,కాసం రాజశేఖర్,అనంతుల భూమయ్య, వెలిచాల బుచ్చయ్య,సంగెం కిరణ్,చాడ సత్తయ్య,పల్లెర్ల వీరేశం, మహం కాళి చంద్రశేఖర్,ఎల్లంకి రమేష్,దొంతుల రాజేశం,ఎర్ర మల్లేశం, శివ శ్రీనివాస్, పల్లెర్ల గంగాధర్,సంగెం శ్రీను,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కలల హరివిల్లు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

రాయికల్, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఏప్రిల్ 20, 21తేదిల్లో జరిగే కలల హరివిల్లు క కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను రాయికల్ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి బన్న హరీష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిరునాత్మకతను బయటకు తీసి అంతరించిపోతున్న పాత పద్ధతులను మరల పునరుతి చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సింగిడి కలల హరివిల్లు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మనోజ్, శ్రావణ్, మణితేజ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన యాత్ర

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు విజ్ఞాన యాత్రకు వెళ్లారు. విజ్ఞాన యాత్రలో భాగంగా కరీంనగర్ మిల్క్ డైరీ ఎలగందుల కోటను సందర్శించారు. కరీంనగర్ డైరీలో పాలశీతలీకరణ ప్యాకేజింగ్ ప్రాసెసింగ్ తదితర విషయాలను సందర్శన ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అలాగే చారిత్రక ప్రదేశాల సందర్శనలో భాగంగా ఎలుగందుల కోటను సందర్శించి కోట యొక్క ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు. పిఎం శ్రీపథకంలో భాగంగా ఎక్స్పోజర్ విసిట్ ద్వారా విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రత్యక్షంగా పరీక్షించడానికి అవకాశం లభించిందని పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంలో పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటుగా వైస్ ప్రిన్సిపల్ నగేష్,ఉపాధ్యాయులు రమణ, రాజశేఖర్, మురళీధర్, రాజేశ్వరి, సంధ్యారాణి, జి.సంధ్య, హరిప్రియ, ఆర్.సంధ్య, అన్నపూర్ణ, అర్చన,విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్యోతి స్కూల్ విద్యార్థులు మై విలేజ్ కార్యక్రమం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :




జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ స్థానిక తాటిపల్లి గ్రామంలో మన ఊరు మన ఆత్మగౌరవం పేరిట పల్లెదనం ప్రతిబింబించేలా వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలోని పిల్లల యొక్క అద్భుతమైన ప్రతిభను వారి తల్లిదండ్రులు,గ్రామస్తుల ముందే ప్రదర్శించడం ,పల్లె వాతావరణాన్ని పల్లె ప్రాముఖ్యతను ఈతరం విద్యార్థులు ప్రత్యక్షంగా చూపించడం. ఈ కార్యక్రమాన్ని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు,జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు యొక్క గొప్పతనం వివరించే విధంగా వేసిన నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. అదేవిధంగా తల్లిదండ్రులకు తమ పిల్లలపై గల అమూల్యమైన ప్రేమ గురించి ప్రదర్శించిన నాటిక చూపరులను కంటతడి పెట్టించింది. పల్లె వాతావరణం ప్రకృతి అందాలను చూపించే విధంగా చేసిన నృత్యాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. పలువురు ప్రదేశాలు,విశిష్టత గాంచిన దేవాలయాలు,ప్రభుత్వం నుంచి పొందుతున్న సేవలు,తమ స్కూల్ యొక్క గొప్పతనం గురించి ఇచ్చిన ఉపన్యాసాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరిచరణ్‌రావు,శ్రీధర్‌రావు,రజిత,అజిత,మౌనికరావు,తాటిపల్లి ఎంపిటిసి పూదరి శ్రీనివాస్,పోషకులు,బక్కశెట్టి ఆంజనేయులు,శ్రీపాద ప్రశాంత్,అటకం రవి,ఆర్ఎంపిలు శ్రీపాద సత్యం,అబ్దుల్లా,అధిక సంఖ్యలో తల్లిదండ్రులు,తాటిపల్లి ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గొల్లపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ సిబ్బంది ప్రారంభించారు. గుంజపడుగు, అగ్గిమల్ల, రాపల్లి, గంగాదేవిపల్లి, రాఘవపట్నం, ఇబ్రహీంనగర్, నందిపల్లి, గంగాపూర్, ఇస్రాజ్‌పల్లి, శెకల్ల, వెనుగుమట్ల, అబ్బాపూర్‌లలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ సెక్రటరీ బి.రాంసుధాకర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు,ప్యాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి రైతులకు అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మామిడిలో సస్యరక్షణ,చీడపీడల నివారణకై శాస్త్రవేత్తలచే అవగాహన కార్యక్రమం,రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున ఉదయం పది గంటల నుండి పన్నెండు గంటల వరకు గొల్లపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మామిడి రైతులకు చీడపీడల నివారణ,సమగ్ర పోషణ,సస్యరక్షణ,అధిక దిగుబడులపై వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మాదవి,మౌనికలు సలహాలు ఇస్తారని మామిడి రైతులు అదిక సంఖ్యలో పాల్గొని తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని ఎవో కరుణ తెలిపారు.

## వాహనంలో తరలిస్తున్న రూ.1.33 లక్షలు పట్టివేత

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండలం,రాయపట్నం గ్రామం మీదుగా ఓ కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.1.33 లక్షలు నగదును స్థానిక పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి నేతృత్వంలో ధర్మపురి ఎస్సై ఉదయ్‌కుమార్,వెల్గటూర్ మండలం పోలీస్ సిబ్బందితో కలిసి రాయపట్నం చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. రాయ పట్నం మీదుగా ఓ కారులో ఇట్టి నగదును తీసుకెళ్తుండగా వాటిని స్వాధీన పరుచుకొని సంబంధిత అధికారులకు అప్పగించినట్లు సిఐ తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్‌లకు దీటుగా నవోదయ సీటు

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నందు చదివిన బొంగాని సాత్విక్ తండ్రి తిరుపతి నవోదయ పాఠశాలలో సీటు సాధించడం జరిగింది. సీటు రావడానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు రవీంధర్‌రెడ్డి, కువారస్వామి, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందించి మన గ్రామానికి,ప్రాథమిక పాఠశాలకు మంచి పేరు తెచ్చిన ఉపాధ్యాయులకు గ్రామ ప్రజలు,తాజా మాజీ సర్పంచ్ మారం జలేందర్‌రెడ్డి,లైన్స్‌క్లబ్ సెంబర్,కుంట మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్


# ఘనంగా 'మల్లన్న' బోనాలు

**- డెబ్బై వేల బోనాలతో మొక్కులు చెల్లింపు**



**మెటుపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:** మెటుపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల జాతర ఆదివారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కరీం నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులు ఉపవాస దీక్షలుబూని నియమనిష్టలతో వండిన బోనాలను స్వామి వారికి సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. సాయంత్రం ఒకే సారి సుమారు 60 వేలకు పైగా బోనాలను నెత్తిన పెట్టుకుని ఆలయం చుట్టూ భక్తులు ప్రదక్షణలు జరిపారు. మల్లన్నకు బోనాలు సమర్పించి పూజలు చేశారు. గొర్రెపిల్లలను, బెల్లంను కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తుల పూన కాలు, పోతురాజులు, ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బోనాల అనంతరం రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. జాతర ఉత్సవంలో భాగంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, తది తర ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వ మతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్**

**రుద్రంగి, మార్చి 31, ప్రభాతవార్త:** సర్వమతలా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట కేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం మజీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయతకు, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోని సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నేటి ప్రజల విర్వాసాన్ని కోల్పోయారన్నారు. ప్రజలు మెచ్చే ప్రభుత్వ కేవలం కాంగ్రెస్‌పై విశ్వాసముందారని అన్నారు. ప్రజలు మెచ్చే పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలను చేరడానికి చదువు ఒకటి మార్గం

**- ఇల్లందుల శ్రీనివాస్**




**మెటుపల్లి అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:** జ్ఞానోదయ డిగ్రీ హ్యాండ్ పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో ఈ రోజు డిగ్రీ కళాశాల ఫైనల్ విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు ఘనంగా జరిపారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో గతంలో ఈ కాలేజీలో చదివిన ప్రభుత్వ ఉద్యోగం పొందిన విద్యార్థులకు విద్యార్థినులకు జ్ఞానోదయ డిగ్రీ కరస్పాండెంట్ చైర్మన్ ముఖ్య అతిథులు అలాగే కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. పలువురు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇష్టంలో కష్టపడి చదవాలని ఇష్టపడి చదివితే కొద్దిగా కష్టమైన ప్రభుత్వ ప్రైవేటు అయిన ఉద్యోగాలు గ్యారెంటీగా వస్తాయని ఉన్నత శిఖరాలు చేరుకుంటారని తల్లిదండ్రుల కష్టానికి ఫలితాలు సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రవీంద్ర కరస్పాండెంట్ రాజేశ్వర్ గౌడ్ సంకల్ప కాలేజ్ కరస్పాండెంట్ విజయేంద్ర, అహ్మద్, కళాశాల చైర్మన్ మహాజన్ నర్సింలు కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ డైరెక్టర్స్ దొంతుల శివకుమార్ బండారి కమలాకర్ ప్రిన్సిపాల్ కెవి సంతోష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అసిస్టెంట్ మేనేజర్ పదవీ విరమణ వేడుకలు



**రుద్రంగి, మార్చి 31, ప్రభాతవార్త:** రుద్రంగి మండలంలోని కెడిసిసి బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న బుస్స రమేష్ పదవీ విరమణ వేడుకలు ఆదివారం రోజున బ్యాంక్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ రుద్రంగి కెడిసిసి బ్యాంక్‌లో గత నాలుగు సంవత్సరాలుగా అసిస్టెంట్ మేనేజర్‌గా సేవలందించిన బుస్స రమేష్ పదవి విరమణ సందర్భంగా బ్యాంక్ స్టాఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించామని అన్నారు. రమేష్ 37 సంవత్సరాలుగా కెడిసిసి బ్యాంక్‌కి సేవాలందించారని గుర్తు చేశారు. పదవి విరమణ పొందిన రమేష్‌ని ఇతర బ్రాంచ్‌ల మేనేజర్లు అతని కుటుంబ సభ్యులు బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించి కేక్ కట్ చెపిచ్చి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు, రమేష్, వెంకటేశ్వర్లు, అరుణ్ కమార్, సాయి కుమార్, దేవరాజ్, మార్కండేయ దదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, మార్చి 31, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు డబ్బా, వర్షకొండ, వేముల కుర్తి, యామాపూర్, తిమ్మాపూర్ తండా, గోధుర్ గ్రామాల్లో క్రైస్తవ భక్తులు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకుననఆనరు. ఆదివారం తెల్లవారుజామున ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుప్రభు మరణించి తిరిగి లేచిన దినముగా ఈస్టర్ పండుగను జరుపుకుంటున్నారు. క్రైస్తవ భక్తులు నూతన వస్త్రాలను ధరించుకొని భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దైవ సేవకులు బాబురావు అయ్యగారు వర్తమానాన్ని అందించారు. సాయంత్రం వేళలో సిలువ వెలిగింపు కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు బాబురావు, బలిపీఠం, గిద్యోన్, జోసెఫ్, ఇమ్మానియేల్, ఎంపీటీసీ శాంతి, బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు జీవన్, క్రైస్తవ భక్తులు శాంతయ్య, డాక్టర్ శ్రీధర్, పురుషోత్తం, ఏసుదాసు, యేసురత్నం, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



# ఎంబిబిఎస్ విదార్యర్థినికి మెమొంటోతో సన్మానం



**మెటుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** మెటుపల్లి పట్టణానికి చెందిన మంచాల రాజ్ కుమార్ కుమార్తె చందన ఇటీవలే ఎంబిబిఎస్ విద్యను పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మెటుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు మైలారపు రాంబాబు సాలువతో మెమొంటోతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి విద్యా కమిటీ అద్యక్షుడు పడిగల శ్రీనివాస్ కార్యదర్శి బండారి శివ వాసవి గార్డెన్ అద్యక్షుడు కోట కిరణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మి రవి కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ యువజన సంఘం అద్యక్షుడు చకిన కేదార్నాథ్ విద్యా కమిటీ సంయుక్త కార్యదర్శి అరుణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. వెనుకబడిన పేద వైశ్య విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు.



# 1980 - 81 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** 1980 - 81 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 1980 - 81 బ్యాచ్ పదవ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనంలో అదే బ్యాచ్ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అదే ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోరపల్లి ప్రధానోపాధ్యాయుడిగా మిడిదొడ్డి సమ్మయ్య విధులు నిర్వహిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో ఏఎస్ఐ విజేందర్ రావు, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాజ గోపాల్, కార్యక్రమ నిర్వాహకుడు, పూర్వ విద్యార్థి టంగుటూరి రాజయ్య తో పాటు పూర్వ విద్యార్థులు సతి సమేతంగా పాల్గొని ఒకరినొకరు ఆత్మీయత పంచుకుని ఆనాటి గురువులు కృష్ణమూర్తి, రాజిరెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పోరాటాలతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం



గోదావరిఖని, ప్రభాతవార్త.

సిఐటియు పోరాటాలతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. యూనియన్ జిడికె 2, 2ఎ ఇంక్లయిన్ ఫిట్ కమిటీ సమావేశం బ్రాంచి ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సిఐటియు పోరాటాల వల్లనే సింగరేణి స్కూల్స్ అన్నింటిని సిబిఎస్ఇగా మార్చాలన యాజమాన్యం కార్మికుల అభిప్రాయాలను కోరడం అభినందనీయమని అన్నారు. అలాగే మంచినీటి సమస్యల పరిష్కారం కోసం గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణం కోసం జిడికె 1, 3వ ఇంక్లయిన్ వద్ద ప్రారంభించడం జరిగిందని, వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆసుపత్రులను మెరుగు పరచాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను రిక్రూట్‌మెంట్ చేయాలనే డిమాండ్‌మేరకు డాక్టర్ల రిక్రూట్‌మెంట్ సదుపాయాలు మెరుగుపరిచేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. కార్మికుల చిరకాల కోరిక సొంతిల్లు కార్మికులందరికీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం కలిసి కసరత్తు ప్రారంభించారని తెలుస్తుందని, తక్షణమే కార్మికుల సొంతిల్లు అమలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మెండే శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, ఎ.శంకర్, వంగల శివరాంరెడ్డి, విజయ్ కుమార్, తిప్పారపు రాజు, బొంకూరి సురేష్, ఎం.సుభాష్ తదితరులున్నారు.

## రైతు నిరసన దీక్షలో బిఆర్ఎస్ నాయకులు



ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన రైతు నిరసన దీక్షలో ముత్తారం మండల బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పాల్గొన్నారు. మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ చేపట్టిన రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో వారు పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి, ముత్తారం మండల బిసి సెల్ అధ్యక్షుడు చల్ల సమ్మయ్య పటేల్, ముత్తారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ దేవనూరి సతీష్, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, నాయకులు రాగుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 5న నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశ్వక్సేనారాధాన, పుణ్యాహవాచనం, రక్షబంధనం, స్వామివారి కల్యాణం, అరగోష్ఠి కార్యక్రమాలను పురోహితులు కె.శ్రీనివాసాచార్యులు నిర్వహించనున్నారని మాజీ ఎంపీపీ, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, చిలువేరి సది, కనవేన కుమార్, కంప మోహన్, దొంతరవేన రాజయ్య, కలవేన రమేష్, కాశిపేట మధునయ్య, బత్తిని ధనుంజయ్, కంప రాకేష్, రామగిరి రాజబాపు, అగ్గిమల్ల కొమురయ్య, మాదాసి రూపేష్, మాదాసి రాకేష్, కనవేన కుమార్, కాశిపేట కుమార్, దొంతరవేన నర్సయ్య, పంజాల నరేష్, కాశిపేట లింగయ్య తదితరులున్నారు.

## ముప్పిరితోటలో పోచమ్మ బోనాలు



ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో ఆదివారం ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. 100 కుటుంబాల ముదిరాజ్ కులస్థుల మహిళలు నెత్తిమీద బోనాలు ఎత్తుకొని డప్పు చప్పులతో పోచమ్మ దేవాలయానికి వెళ్లి మొక్కల్ని చెల్లించుకున్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పెద్దమ్మ బోనాలు పట్నాల్లో భాగంగా ముందుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి నైవేద్యం కళ్ళు పోచమ్మకు ఆరబోసి మా పిల్లలను పాడి పంటలను చల్లగా చూడాలి తల్లి అని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి ముత్యం లచ్చయ్య, ముదిరాజు సందీప్,దేవయ్య,మొండయ్య,స్వామి,సతీష్,రంజిత్‌లతో పాటు ముదిరాజు కులస్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిత్రుల కుటుంబాలకు అండగా నిలిచిన తోటి మిత్రులు



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 1991-92 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బట్టు నగేష్, దునుకుల స్వామి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. మృతి చెందిన స్నేహితులు బట్టు నగేష్, దనుకుల స్వామిల కుటుంబాలకు అప్పటి తోటి మిత్రులు అండగా నిలిచారు. ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎల్ల బాల్ రెడ్డి, దొంత బాలరాజు, జనగామ శ్రీనివాస్, చుంచు బాబు, చందనం రాజు, వేముల వెంకటస్వామి, కుంబాల యాదగిరి రెడ్డి, మిరుదొడ్డి అన్నమయ్య, ఎండి.మునాఫ్, మింగాని మహేందర్, బాల్సాని శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన కార్పొరేటర్



రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీలలో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి సహకరించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్‌కు ఆయన డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు, యువకులు, సీనియర్ సిటిజన్స్ తదితరులున్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.



మహారాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు. చంద్రాపూర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా సుధీర్ మునిగంటి వారి పోటీ చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా ప్రతాప రామకృష్ణ ప్రచారం చేశారు. మహారాష్ట్రలో ఉన్న తెలుగు ఓటర్లతో సమావేశమై బిజెపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలో బిజెపి పూర్తి అధికారం రావడానికి 370 సీట్లకు పైగా వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జూలపల్లి,ప్రభాతవార్త :

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో 1993-94 పదోవతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా 1993-94 బ్యాచ్‌లో విద్య బోధించిన ఉపాధ్యాయులు రఘురాంరెడ్డి,రామ్‌రెడ్డి,మోహన్‌రెడ్డి,రామ్‌కిషన్‌రావు,సరస్వతి,దశరథరెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్ష ఫలితాల్లో జూపిటర్‌కు రెండు సీట్లు

జూలపల్లి,ప్రభాతవార్త :





జూలపల్లి మండలంలోని ఇటీవల వెలువడిన నవోదయ పరీక్ష ఫలితాల్లో జూపిటర్ విద్యార్థులు అబ్బాపూర్ గ్రామానికి చెందిన గన్ను వేణుగోపాల్‌రెడ్డి, జూలపల్లి గ్రామానికి చెందిన పాశం కార్తీక కు సీటు వచ్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అందే కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కుమారస్వామిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ రెండు నవోదయ సీట్లు మా పాఠశాలకు రావడం గర్వకారణం అని కుమారస్వామి తెలిపారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో హోమాలు అభిషేకాలు



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర సీతారామచంద్ర లక్ష్మణ్ నాగేంద్రస్వామి నవగ్రహ పార్వతి పరమేశ్వర దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు భక్తులు సామూహిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. సాయంత్రం సువాసిని కుంకుమ పూజా దాన్యాధివాసము పుష్పాదివాసం పలాదివాసం మంగళ హారతి మంత్రపుష్పం గ్రామ పురోహితుడు నిట్టూరి సతీష్ శర్మ తో పాటు వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ,మాజీ సర్పంచులు తుల మనోహర్‌రావు,గోనె శ్యామ్,ముద్దసాని స్వరూప రాజయ్య, కోమల మల్లమ్మ,ఆలయ కమిటీ సభ్యులు దోమ్మటి రవి,జంగా ప్రభాకర్ రెడ్డి,ముద్దసాని సమ్మయ్య, దోమ్మటి భాస్కర్,గాదర్ల వెంకటేష్,అలుగువెల్లి సంపత్‌రెడ్డి,సంఘని శ్రీనివాస్,ముద్దసాని రాజేశం,బొల్లోజుల రవీందర్,గాదర్ల రవి,అట్టపెల్లి నరేష్,గాజర్ల రాకేష్,బుర్ర హరీష్,పోగుల గణేష్,ముస్కు శివ,దొమ్మటి రాకేష్,కోమాల అరవింద్,గాజుల రాజు,కట్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రామన్నపేటలో ఆత్మీయ సమ్మేళనం - ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కోనరావుపేట,ప్రభాతవార్త:** సబ్బండ వర్గాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా, ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గతంలో చెప్పినట్టుగానే మీ ఇంటి బిడ్డగా మీలో ఒకడిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గతంలోని పాలకులు ఎమ్మెల్యే పదవిని తమ హోదాకు రక్షణగా వాడుకున్నారే తప్ప, ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నడూ పాటుపడలేదన్నారు. పది సంవత్సరాల నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడి, ప్రజల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వానిని ఎన్నుకున్నారని అన్నారు. 2014లో సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉండేదనీ, కానీ రాష్ట్రాన్ని ప్రస్తుతం అప్పుల కుప్పగా చేసిన ఘనత కేవలం బీఆర్ఎస్‌కే చెందుతుందన్నారు. ప్రస్తుతం 6లక్షల71 వేల కోట్ల రూపాయాలు అప్పు చేశారని, దానికి మనం బ్యాంక్ ప్రతి ఏటా 70 వేల కోట్ల చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, తెలంగాణ ప్రజల నెత్తిన పెనుభారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టకుండా వదిలిపెట్టారని అన్నారు. ఎన్నికల కోడ్ పోయిన తర్వాత మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రామన్నపేటకు లింక్ రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాలను త్వరలోనే చేపడతమన్నారు. ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నేరవేరుస్తుందనీ, వాటిని చూసిన బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తుందన్నారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ ఎర్ర దేవరాజుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్‌పాషా,డీసీసీ ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, డీసీసీ కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొర్ర రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి,నాయకులు రషీద్,వీరబోయిన తిరుపతియాదవ్,లక్ష్మీనారాయణ.దేవరాజులు,కరుణాకర్‌లు ఉన్నారు.

# ముగిసిన శివ కల్యాణోత్సవాలు

- రాజన్న క్షేత్రంలో ఘనంగా పూర్ణాహుతి





**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో మంగళవారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివ కల్యాణోత్సవాలలో చివరి రోజు ఆదివారం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమ శంకర్ నేతృత్వంలో అర్చకులు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకా దశ రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీ స్వామివారి త్రిశూల యాత్ర నిర్వహించి, ధర్మగుండంలో అవబృధ స్నానం గావించారు. రాత్రి ఏకాదశావరణములు, ఏకాంత సేవతో ఐదు రోజుల పాటు జరిగిన శివ కల్యాణ ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది

- కొట్లాడి సాధించిన తెలంగాణలో పదేళ్లు అభివృద్ధి చేసినం
- ఎంపీ బండి సంజయ్ రూ.5 కూడా తీసుకురాలేదు
- మాజీ ఎంపీ వినోద్ కుమార్





**కరీంనగర్,ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీల, అబద్దాల పునాదులపై, ప్రజలను మాయచేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువ చైతన్య సదస్సు అలుగునూర్‌లోని శ్రీలక్ష్మి నర్సింహ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. నీళ్ళ, నిధులు, నియామకాల కోసమే 2001లో తెలంగాణ ఉద్యమం పుట్టిందన్నారు. 14 ఏళ్ళు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదులపై కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మాణం చేసి కోటి ఎకరాలకు సాగునీళ్ల ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తేవడం జరిగిందని, పదేళ్ళలో 1.61 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. మరో 30వేల ఉద్యోగాలకు గత ప్రభుత్వం పరీక్షలు కూడా నిర్వహించిందని తెలిపారు. సీమాంధ్ర పాలనలో తెలంగాణలో అనేక ప్రాంతాల్లో బొగ్గు ఉత్పత్తి అయితే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మాత్రం ఆంధ్ర ప్రాంతంలో నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 26వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరెంటు కోతలు మొదలయ్యాయని ఆరోపించారు. 2014లో ఎంపీగా గెలిచిన తర్వాత కొత్తపల్లి నుంచి మనోహర బాద్ వరకు రైల్వే లైన్, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయయ రహదారులు, వెయ్యి కోట్లతో కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందన్నారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్‌లో ట్రిబుల్ ఐటీ మంజూరు చేయించి, 50 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ప్రభుత్వ ఎంపీ బండి సంజయ్ పట్టించుకోక పోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ ఒక్క గుడి తేలేదన్నారు. ఒక్క నవదోయ పాఠశాల తేలేదని పేర్కొన్నారు. బండి సంజయ్‌కి యువకులు, విద్యార్థుల పట్ల ఏమాత్ర చిత్తశుద్ధి ఉన్నా కూడా కేంద్రం నుంచి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఎందుకు తేలేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు ఇతర రాష్ట్రాల వారు వివిధ స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు నేర్చుకుని వచ్చి 30 లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికి ఇంకా 23 నవోదయ విద్యాలయాలు ఎందుకు తీసుకురాలేకపోయారని అన్నారు. కేంద్రంలో 400ల సీట్లు వస్తున్నాయని ప్రధాని మోడీ అంటున్నారు.. అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేది ఏం లేదన్నారు. ఐదేళ్లలో రూ.5 కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణరావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ ద్యావ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, శ్రీనాథ్ గౌడ్, హరిబాబు, గంప వెంకన్న, మహిపాల్ రెడ్డి, మహిపాల్, శేఖర్ గౌడ్, రవిందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రమేష్, భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# నిర్మాణం పూర్తయిన.. నిరుపయోగంగా సులబ్ కాంప్లెక్స్

- ఏడు సంవత్సరాలుగా కొనసాగిన నిర్మాణం పనులు
- అయినప్పటికీ అందుబాటులోకి రాని వైనం
- పట్టించుకోని పాలకులు... అధికారులు

**చందుర్తి, ప్రభాతవార్త:** మండల ప్రజలకు అందుబాటులో ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 సంవత్సరంలో చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టగా, ఏడు సంవత్సరాల నుంచి పనులు నామమాత్రంగా చేపట్టడంతో ఎట్టకేళకు ఆరు మాసాల క్రితం నిర్మాణపు పనులు పూర్తయ్యాయి. అయినప్పటికీ సులబ్ కాంప్లెక్స్‌లో అందుబాటులోకి తీసుకు రాకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పటి వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ఎస్‌డిఎఫ్ నిధులు 5లక్షలు, సిడిపి నిధులు 3లక్షలు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించారు. దీంతో మండల కేంద్రానికి చెందిన తిరుపతి రావు, మార్త గంగాధర్ నిర్మాణ పనులను చేపట్టారు. పనుల పురోగతిని బట్టి బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు పనులు చేయడంలో నిర్లక్ష్యం చేశారు. అధికారుల ఒత్తిడితో గుత్తేదారులు అప్పులు చేసి పనులు చేసినప్పటికీ బిల్లులు రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సులబ్ కాంప్లెక్స్ నిర్మాణంలో జాప్యం జరగడంతో జిల్లా కలెక్టర్, చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్‌ను పనులు చేయాలని ఆదేశించారు. దీంతో సర్పంచ్ ప్రేమలత సులబ్ కాంప్లెక్స్‌లో మిగిలిపోయిన ప్లంబర్, ఎలక్ట్రీషియన్, టైల్స్ తదితర పనులను పూర్తి చేశారు. అయినప్పటికీ సులబ్ కాంప్లెక్స్‌ను అందుబాటులోకి తీసుకు రావడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారు. చేసిన పనులకు పూర్తిగా బిల్లులు రాకపోవడంతో ముగ్గురు గుత్తేదారులు మారారు. సులబ్ కాంప్లెక్స్ ప్రారంభించకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, మహిళలు మల విసర్జన కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సులబ్‌కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**నిర్మాణ పనులను రికార్డు చేశాం... పంచాయతీ రాజ్ ఎఇ వెంకటేశ్వర్లు**

చందుర్తి మండల కేంద్రంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు రికార్డులు చేశామని ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరిగింది వాస్తవమేనని అన్నారు. ప్రస్తుతం సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు.



# నృసింహాలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మపురి, ప్రభాతవార్త :** బ్రహ్మోత్స వాల్లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ఆదివారం అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గోదావరి స్నానం ఆచరించి దేవాలయంలోని అన్ని ఆలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి అభిషేకం,హారతి,తదితర పూజలు నిర్వహించారు.రాత్రివేళలో శ్రీ వెంకటేశ్వరస్వామి వార్ల ఏకాంతోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,ఉత్స వ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్,స్థానిక ప్రజాప్రతినిధులు,ఉత్స వ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ జ్యోతినగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల గురించి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల గురించి సంబంధించి కరీంనగర్ రూరల్ మండల ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల్లోకి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ హామీలను తీసుకువెళ్లి, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల ప్రెసిడెంట్ కారెడ్డి రాంరెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## నకిలీ విలేకరులపై కేసు నమోదు

### చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు... డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి



తంగళ్ళపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:- విలేకరులమని చెప్పి లారీని అడ్డగించి లారీ ఓనర్‌ను భయపెట్టి 20,000 వేల రూపాయలను వసూలు చేసిన ఐదుగురు వ్యక్తులపైన తంగాళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ. శనివారం రోజున సాయంత్రం అందాజ ఐదు గంటలకు వేములవాడలోని వరలక్ష్మి రైస్ మిల్ నుండి 600 వడ్ల బస్తాలను తీసుకుని సిద్దిపేటకు వెళుతున్న లారీని జిల్లెల వరకు వెంబడించి, లారీని అడ్డగించి డ్రైవర్ ద్వారా ఓనర్ వివరాలు తెలుసుకొని ఓనర్‌కు ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని లేనిచో సంబంధిత అధికారులకు చెప్పి వడ్లపై కేసు నమోదు చేపిస్తామని బెదిరించగా వేములవాడలో ఉన్న రైస్ మిల్లు యజమాని జిల్లెలకు రాగా అక్కడ ఉన్న ఐదుగురు వ్యక్తులు 1. పొన్నం చంద్రమౌళి, 2. దూస రాజేందర్, 3. చౌటపల్లి వెంకటేష్, 4. అవునూరి ప్రశాంత్, 5. నరేష్‌లను కలవగా అట్టి వ్యక్తులు మేము విలేకరులమని చెప్పి ఇట్టి లారీ అక్రమంగా పోతుందని మాకు డబ్బులు ఇవ్వాలని లేనిచో పై అధికారులకు చెప్తామని భయపెట్టగా రాత్రి సమయం కావడంతో భయానికి గురైన రైస్ మిల్ యజమాని వద్ద నుండి 20వేల రూపాయలు పైన తెలిపిన ఐదుగురు వ్యక్తులు తీసుకున్నారని బాధితుడు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నేరానికి పాల్పడిన వ్యక్తులు పరారీలో ఉండగా ఒక విలేకరి చంద్రమౌళిని అరెస్టు చేసి అతని వద్ద నుండి రాత్రి బలవంతంగా తీసుకున్న 20,000 వేల రూపాయలు, ఒక హోండా యాక్టివా ద్విచక్ర వాహనం, సెల్ ఫోను స్వాధీన పరచుకోవడం జరిగిందని, మరియు నేరానికి పాల్పడిన వారిలో చంద్రమౌళిని ఈ రోజు రిమాండ్‌కు తరలించడం జరిగిందని, పరారీలో ఉన్న మిగిలిన నిందుతులను కూడా అరెస్ట్ చేస్తామని అయన చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారి వివరాలను ఫోన్ నెంబర్ 8712656370కి లేదా డయల్ 100కి కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## ఘనంగా కురమ వాడ పోచమ్మ బోనాలు



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: జ్యోతినగర్ కురుమ వాడ పోచమ్మ బోనాలు జ్యోతి నగర్ కురుమ కుల పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు జడ్జి పుల్లా కార్తీక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని జ్యోతి నగర్ కుల పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుల్ల కార్తీక్ మాట్లాడుతూ.. ఉగాది పండుగ ముందు గ్రామ కాపలా అయినటువంటి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం అన్నారు.

అందరిని అమ్మవారు చల్లగా చూడాలని కోరుకున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం మహిళా అధ్యక్షురాలు కర్రేపావని రవి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పోచమ్మ బోనాలు కురుమవాడలో ఘనంగా నిర్వహించుకుంటామని, అదేవిధంగా ఈసారి కూడా అమ్మవారిని అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటూ బోనాలు నిర్వహించడం చాలా సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతినగర్ పెద్ద కురుమ కర్ర బీరయ్య, కర్రె రాజమల్లు, కుల పెద్దల దయ్యాల మల్లయ్య, సాయిళ్ళ శంకర్, కర్రే ఐలయ్య, జ్యోతి నగర్ మహిళా మణులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

### కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్

### శుభోదయ పాఠశాలలో ఫేర్వెల్ డే వేడుకలు

తంగళ్ళపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:- తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని అది చేరు అంతవరకు నిరంతరము ఇష్టపడి చదవాలన్నారు. ప్రతి విద్యార్థి రాయడము, చదవడం నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రతి ఒక్కరి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంప సుధాకర్, మాధవి విరుమల, గిరిజ, సుజాత, క్రాంతి, అనిల్, అజయ్, పద్మశ్రీ, సరిత తదితరులు పాల్గొన్నారు.



## సుడా చైర్మన్‌కు శాతవాహన వాకర్స్ సన్మానం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: సుడా చైర్మన్‌గా నియమితులైన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని శాతవాహన యూనివర్సిటీలోని శాతవాహన వాకర్స్ అసోసియేషన్ వాకర్స్ ఆదివారం ఉదయం నడక సమయంలో సన్మానించారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ధర్మారం వెంకట స్వామి, పేరుక రాజేందర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న నాయకుడు నరేందర్ రెడ్డి అని, అటువంటి నాయకుడు సుడా చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల అందరం సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు మాకల నర్సయ్య, శ్యామ్ ప్రసాద్, పోచయ్య పటేల్, మోహన చారి, కనకా చారి, అంజన్ కుమార్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీదారులకు కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు

### నికార్సైన నేతలు ఉంటే కాళ్ళు మొక్కి పార్టీలోకి ఆహ్వానిస్తాము

### సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కెకె మహేందర్ రెడ్డి..

తంగళ్ళపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:- తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంపీరియల్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నూతనంగా పార్టీలో చేరికైనా సుమారు 600 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా తన వెంట ఉండి ప్రోత్సహించిన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. రైతులకు ఈ ప్రాంత రైతులు కరువు కాటకాలతో బాధపడుతున్నారంటే దానికి పూర్తి బాధ్యత స్థాని ఎమ్మెల్యే గత ప్రభుత్వ పూర్తిగా బాధ్యత వహించాలని తెలిపారు. వడగండ్ల వానకు అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలకు ఇతర రైతులకు పదివేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పిటీసీ సభ్యురాలు పూర్మాని మంజుల లింగారెడ్డి, వైద్య శివప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాజు, జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు భరత్, నేరెళ్ల నరసింగం, చుక్క రాజశేఖర్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఒడిస్సా లోక్ సభ పరిశీలకులుగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ఒడిస్సా రాష్ట్రంలో రాబోతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీ జాతీయ కమిటీ పలు లోక్ సభ నియోజకవర్గాలకు గాను పలువురు కాంగ్రెస్ నాయకులను నియోజకవర్గ పరిశీలకులుగా నియమించడం జరిగింది.

ఈ నియామకలలో కరీంనగర్ నియోజకవర్గ నేత దివంగత ఎమ్మెస్సార్ మనువడు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు ఒడిస్సా లోక్ సభ పరిశీలకులుగా నియమిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సి.వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మేనేని రోహిత్‌రావు మాట్లాడుతూ.. పార్టీ కోసం ఎల్లవేళలా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని, ఒడిస్సా ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసే అవకాశాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, కేసీ వేణుగోపాల్‌కి, అదేవిధంగా ఏఐసీసీ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజానికి దిక్సూచి,ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి

## సులోచనదేవికి ఘనంగా సన్మానం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
సమాజంలో ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్ శాఖలు పనిచేస్తుంటాయని, ఈ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, ఆదర్శవంతమైందని, సమాజానికే దిక్సూచిలా ఉండాలని, ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్‌లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ చదువు సులోచన దేవి పదవి విరమణ సన్మాన సభకు ఎమ్మెల్సీ రఘోత_ం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా సులోచన దేవి, ఆమె భర్త ప్రకాష్‌రెడ్డిలను ఘనంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరుకాగా, అనంతరం ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు, ప్రమోషన్లు, పదవి విరమణ సహజసిద్ధమైందని, ఇవి అన్ని ప్రభుత్వ శాఖలలో జరుగుతూ ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న అటెండర్ మొదలుకుని, కలెక్టర్ వరకు వారందరిని చిత్తశుద్ధితో ఉపాధ్యాయ వృత్తిని సామాజిక బాధ్యత గుర్తించి, విద్యార్థి లోకానికి విద్యతో పాటు సమాజిక నడవడిని నేర్పినప్పుడే ఆ వృత్తికి న్యాయం చేకూర్చినవారమవుతామని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. అన్ని ఉదోగ్యాలకెల్ల అత్యంత గౌరవ ప్రథమైన ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అన్నారు. సులోచనదేవి 36 సంవత్సరాలపై చిలుకు ఉపాధ్యాయ వృత్తిలో



ఆమె తీర్చిదిద్దిన విద్యార్థులు గొప్పగా సమాజంలో రాణిస్తే ఈ జన్మకు ఆమెకు అంతకుమించిన సంతృప్తి మరోటి ఉండదని రఘోత్తం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్, మాజీ మండల విద్యాధికారి నర్సి రెడ్డి మాట్లాడుతూ సింగిల్‌విండో చైర్మన్ సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్ పొల్నేని సత్యనారయణరావులు మాట్లాడుతూ సులోచనదేవి ఉపాధ్యాయ వృత్తిని సమాజిక బాధ్యతగా తీసుకుని, ఎక్కడ పనిచేసిన ఆమె వృత్తికి న్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతల వల్కాల ఈశ్వర్‌రెడ్డి, పొలంపెల్లి ఆదర్శన్‌రెడ్డిలు మాట్లాడుతూ సులోచన దేవి సేవలను కొనియాడారు. జిల్లా ప్రధానకార్యదర్శి మర్రి జైపాల్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు పాకాల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిప్పని వెంకట్రాజం, జమ్మికుంట మండల అధ్యక్షులు పంజాల కృష్ణామూర్తి, కంకణాల భాస్కర్‌రెడ్డి, జయప్రకాష్, శ్రీకాంత్, ప్రకాష్, మాదవరెడ్డి, సిరిమల్లె జయేందర్, ముప్కె వీర్రాజు, పి ప్రభాకర్‌రావులతో పాటు పలు మండలాల ఉపాధ్యాయ సంఘాల నేతలు, వందలాది మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటిపన్ను చెల్లించని ఆసుపత్రికి తాళం వేసిన మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రభుత్వపరంగా ప్రజల నుండి, అన్ని వర్గాల వ్యాపార, వాణిజ్య వర్గాల నుండి రావాల్సిన ఆస్తిపన్నులు, ఇంటిపన్నులు, నీటి పన్నులు బేషరతుగా వసూలు చేయాలని గ్రామ పంచాయితీలు మొదలుకుని, మున్సిపల్ కమీషనరేట్ల వరకు కట్టుదిట్టమైన ఆదేశాలు అందడంతో పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖ అధికార యంత్రాంగం, గడిచిన మూడు మాసాలు సుడిగాలిలా తిరిగి కొట్లాది రూపాయల పన్నులు చేసారు. అయినప్పటికి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో రేచల్ నర్సింగ్ హోం గత రెండు సంవత్సరాలుగా 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు గాను, ఇంత వరకు చిల్లి గవ్వకూడా చెల్లించకపోవడంతో 1లక్ష 13వేల రూపాయలు తక్షణమే చెల్లించాలని ఆదివారం సెలవు దినమైన, గడువు ముగుస్తున్నదని, సంబంధిత ఆసుపత్రి డాక్టర్ స్వరూపరాణిపై ఒత్తిడి తెచ్చిన ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం హుజురాబాద్ మున్సిపాలిటీ కమీషనర్ సల్వాడి సమ్మయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి సంపత్‌రావులు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి తాళం వేసి సీజ్ చేసిన సంఘటన హుజురాబాద్ పట్టణంలో సంచలనం రేపింది. ఇప్పటికైన చిన్న మొత్తంలో అడపదడప చెల్లించవల్సిన పన్నులు ఈ రెండు రోజుల్లో అన్ని వర్గాల ప్రజలు చెల్లించాలని మున్సిపాలిటీ కమీషనర్ సమ్మయ్య పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ మాధరావు కిషన్‌రావు, బిల్‌కలెక్టర్, సిబ్బంది ఉన్నారు.



# సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ లక్ష్యంగానే మోడీ పథకాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:
కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్... సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్.. సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా పనిచేస్తుందని, పదేళ్ళ బిజెపి ప్రభుత్వ పాలనలో అనేక ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని అన్నారు. ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో 183, 185 లో లాబార్థి సంపర్క్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని లబ్ధిపొందిన పలువురిని కలుసుకొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా 2014 నుండి బిజెపి మోడీ ప్రభుత్వం భారతదేశం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రధానంగా పేదలు, యువత, రైతులు, మహిళలు అభివృద్ధి చెందే విధంగా బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. మోడీ



ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజలందరికి గ్యారంటీ పథకాలుగా మారాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, కోరే రవీందర్, మోతే స్వామి, కైలాసకోటి గణేష్, ఇటుకల స్వరూప, మోడెం రాజు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో పోచమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. చిరుతల రామాయణం తెలంగాణ ప్రాంతంలో చాలా వ్యాప్తిలో ఉంది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో చిరుతల రామాయణం అతి ప్రాచీన కళారూపం, పల్లెల్లోని యువకులు, కళ అభిమానులు కలిసి ఒక గురువును నియమించుకుని చిరుతల రామాయాణాన్ని నేర్చుకుంటారు. అలాంటి కళా రూపాన్ని జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో ఏప్రిల్ 3వ తేది నుండి 7వ తేది వరకు ప్రదర్శిస్తున్నట్లు రామాయణ కళాకారులు తెలిపారు. రామాయణ కళాకారుడు, కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల సమైక్య జిల్లా ఉపాధ్యక్షుడు బొల్ల కొమురయ్య, శంకరపట్నం మండల అధ్యక్షుడు పడాల సత్యనారాయణ, గురువుల చేత రామాయణ మహా కావ్యాన్ని జగ్గయ్యపల్లి కళాకారులు నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామాయణ కళాకారులు ప్రదర్శించే చిరుతల రామాయణం చూపర్లను ఆకట్టుకుంది. గ్రామంలో బోనాల సందర్భంగా పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో చిరుతల రామాయణ కళాకారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# ఘనంగా ఈస్టర్ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:
ఏసుక్రీస్తు మరణించిన తాను సమాధి నుండి మూడవ రోజును ఏసు పునరుద్దానా దినాన్ని ఆదివారం ఈస్టర్ గా క్రైస్తవ సహోదరి, సహోదరులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గెత్సమనే ప్రార్థన మందిరంలో కరుణాపురం పాస్టర్ జోజి ఆధ్వర్యంలో ఈస్టర్ పండును ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జోజ్ మాట్లాడుతూ ఏసు మనిషిని కుమారుడిగా జన్మించి మరణాన్ని ఓడించి సమాధి నుండి మూడవ రోజున లేసిన రోజును ఆదివారం ఈస్టర్ పండుగా క్రైస్తవ సహోదరి, సహోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరంలో ఉదయకాలమున క్రైస్తవులందరూ ప్రార్థన మందిరాలకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, భాస్కర్, వరికొప్పుల కొండయ్య, రామనాథం, మల్లయ్య, ఎర్ర సారయ్య, రమేష్, కుమార్, ఎల్లస్వామి, మహేష్, మొగిళితో పాటు క్రైస్తవ సహోదరి, సహోదరులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ గూడూరు గ్రామ నూతన కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:
పార్టీలు ఏవైనా రైతులంతా ఒకటే అనే నినాదం ద్వారా గ్రామఅంతటిని ఒక కుటుంబంగా భారతీయ కిసాన్ సంఘ్ పరిగణిస్తుందని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ జిల్లా జోనల్ కార్యదర్శి బోలబోయిన మురళీధర్ అన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు, వరంగల్ జిల్లా జోనల్ కార్యదర్శి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా పిల్లల వెంకటేశ్వర్లు, సెక్రటరీ పాక మల్లయ్య, డైరెక్టర్లుగా గాలిబ్ చంద్రమౌళి, నద్దునూరి శ్రీనివాస్, కుమ్మరి భాను ప్రసాద్, భాషబోయిన రాజేందర్, నరిగే రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు, జోనల్ కార్యదర్శిలు మాట్లాడుతూ తనని భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి రవీందర్, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, రైతులు భద్రయ్య, రాజు, అశోక్, సాంబయ్య, మల్లయ్య, శ్రీనివాస్, రాజేందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# లస్మక్కపల్లిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో ఈస్టర్ సందర్భంగా ఆదివారం షాలెం ప్రార్థన మందిరం అదే విధంగా ఆ గ్రామంలోని బేతెస్థా ప్రార్థన మందిరంలో ఎంతో భక్తితో ప్రార్థనలు నిర్వహించారు. దైవజనులు ఆనంద్ మిశ్రం ఈస్టర్ గురించి మాట్లాడుతూ... ఈరోజు ఏసుక్రీస్తు ప్రభువు మరణించి తిరిగి లేచిన రోజుని, ఆయన యందు విశ్వాసం ఉంచినట్లయితే మనం కూడా మన పాపముల నుండి తిరిగి లేపబడి ఆ పరలోకానికి చేర్చబతామని హితభోద చేశారు. అందరూ చాలా భక్తితో ఏసుక్రీస్తు ప్రభువుని ఆరాధించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అమ్మ సునీత మిశ్రం, పాస్టర్ పెద్దలు దాసారపు రవి, శ్రీనివాస్, సోను, ఇస్తారా, అరుణ, సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## రెండున భవన నిర్మాణ రంగం కార్మిక జిల్లా సమావేశం

బోయినిపల్లి, (ప్రభాత వార్త):

ఏప్రిల్ 2వ తేదిన జరిగే భవన నిర్మాణ రంగం కార్మిక జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు నాయకులు పిలుపు నిచ్చారు. బోయినిపల్లిలో సిఐటియు, భవన నిర్మాణ రంగం కార్మికుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదిన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదురుగా వాగు ఒడ్డున అంబా భవాని ఫంక్షన్ హాల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి భవన నిర్మాణాల రంగం కార్మికులు పెద్ద ఎత్తున ఉదయం 10.30 వరకు ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కోటం రాజు విచ్చేస్తున్నారు కాబట్టి ఈ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకురావాడానికి ఈ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కాబట్టి ఈ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ సందర్భంగా జిల్లా సిఐటియు తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండలం భవన నిర్మాణ రంగం అధ్యక్షులు ఎడపల్లి బాబు, జిల్లా సిఐటియు కమిటి మెంబర్ గురజాల శ్రీధర్, అలాగే భవన నిర్మాణ రంగం కార్మికులు బొద్దు రాజలింగం, బొజ్జ శ్రీను, దాసరి నర్సయ్య, పొత్తూరి మహేందర్, లచ్చయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వేములవాడ రూరల్, (ప్రభాత వార్త):

వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామానికి చెందిన పొన్నం పరశురాం గౌడ్ ఇటీవల కాలంలో తాటిచెట్టు పై నుండి పడి మృతి చెందడంతో అతని కుటుంబానికి ఆదివారం రాష్ట్ర గౌడ యూనిఫాం అసోసియేషన్, రాజన్న సిరిసిల్ల జిల్లా గోపా ఆధ్వర్యంలో రూ. 70వేల ఆర్థిక సాయం అందజేశారు. చనిపోయిన గీత కార్మికునికి ప్రభుత్వం వెంటనే 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 40 సంవత్సరాలు నిండిన గీతా కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయనకు నలుగురు కుమార్తెలు ఉండగా చిన్న కుమార్తె విద్యాభ్యాసం కోసం తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ యూనిఫాం అసోసియేషన్ సభ్యులు సిఐ రాజమౌళి గౌడ్, రిటైర్డ్ సిఐ బుచ్చిరాములు గౌడ్, నాగన్న గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్, వేములవాడ గోపా పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, కార్యదర్శులు వికృతి లక్ష్మీనారాయణ గౌడ్, కైరీ లింగయ్య గౌడ్, ఎదురుగట్ల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

రామగిరి-(ప్రభాతవార్త)

గుండారం గ్రామంలో ఆదివారం సామూహిక కుంకుమ పూజలను గ్రామ మహిళలు ఘనంగా నిర్వహించారు. భూలక్ష్మి, శ్రీలక్ష్మి సహిత గ్రామశిల(బొడ్రాయి) మరియు పోచమ్మ కొలువులో భాగంగా కుంకుమ పూజలను నిర్వహించారు. గ్రామంలోని సుమారు 100 మంది మహిళలు కుంకుమ పూజలో కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు శేషం సురేష్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించడం జరిగింది. భక్తులు పూజలు నిర్వహించి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఈనెల 4వ తేదిన పోచమ్మ కొలుపుతో వేడుకలు ముగియనున్నాయి కుంకుమ పూజలో తమతమ కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సహాయం అందించిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు

రామగిరి-(ప్రభాతవార్త)




కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కొత్తగొండ్ల అమృత కు కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణా రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల అమృత కుమారుడు వెంకటేష్ అనారోగ్యంతో మృతిచెందగా సాన రామకృష్ణా రెడ్డి తో పాటు లయన్ కోలేటి మారుతి, లయన్ ఇనగంటి భాస్కర్ రావుల సహాయంతో 50కిలోల బియ్యంతో పాటు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, క్లబ్ సభ్యులు జబ్బార్ ఖాన్, బండ సాయిశంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్

### - 22 మంది ఆకతాయిలను అదుపులోకి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త)



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థినీలను వేధిస్తున్న 22 మంది ఆకతాయిలను షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి, రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, వారి వద్ద నుంచి 10 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకొని, వారిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 13 మంది మేజర్స్ పై కేసులు నమోదు చేసి, 9 మంది మైనర్లకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎవరైనా విద్యార్థినీలను ఆకతాయిలు వేధింపులకు గురి చేసినట్లయితే వెంటనే డయల్ 100, రామగుండం షీ టీం నెంబర్ 6303923700కు ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.

## నవోదయకు విద్యార్థి ఎంపిక

కోనరావుపేట, (ప్రభాతవార్త):



జవహర్ నవోదయ విద్యాలయానికి కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన కాకరకాయల రాఘవతేజ ఎంపికయ్యారు. ఆదివారం వెలువడిన జవహర్ నవోదయ విద్యాలయ ఫలితాల్లో రాఘవతేజ అర్హత సాధించారు. గ్రామంలోని రుషి విద్యాలయంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి మొదటి నుంచి చదువులో ముందు ఉండేవాడు. చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయానికి 6వ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించాడు. గ్రామానికి చెందిన కాకరకాయల ప్రియాంక-నాగరాజు కొడుకు రాఘవతేజ ఈ అర్హత సాధించడంతో పాఠశాల కరస్పాండెంట్ దాసు అభినందించారు. ఈ విద్యార్థి మరన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నవోదయకు ఎంపికైనా రాఘవతేజకు స్థానిక ఎంపీటీసీ కాశవేణి మమత యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మహేష్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజులు అభినందించారు.

## రైతుల సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి




కోనరావుపేట, (ప్రభాతవార్త):

రైతుల సహకారంతోనే ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సాధిస్తాయని పాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్‌రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి, సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు సభ దృష్టికి తేగా ఏప్రిల్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామన్నారు. సొసైటీలో కొత్త సభ్యత్వాలను ఇప్పించాలని కోరగా, డీసీటీతో మాట్లాడి పర్మిషన్ తీసుకుని ఇప్పించేలా చూస్తామన్నారు. ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా అధికారులతో మాట్లాడి, తగు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, ఎంపీటీసీ ప్రవీణ్, డైరెక్టర్లు జవ్వాజి దేవయ్య, నాగిరెడ్డి, సత్యనారాయణ, సాయికుమార్, రాములు, పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా విద్యుత్ వినియోగిస్తే చట్టరీత్యా చర్యలు

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

అనుమతి లేకుండా విద్యుత్ వినియోగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని సెస్ ఏఈ బుషిక ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మానేరు వాగు సమీపంలోని వ్యవసాయ అక్రమ విద్యుత్ కనెక్షన్లను గుర్తించినట్లు తెలిపారు. అక్రమ విద్యుత్ కనెక్షన్ల మూలంగా ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడి ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోవడంతో పాటు ఇతర విద్యుత్ వినియోగదారులకు లో వోల్టేజీ సమస్య తలెత్తుతుందని వివరించారు. మండలంలో ఎవ్వరైన అక్రమ విద్యుత్ కనెక్షన్లు కలిగిన పక్షంలో డబ్బులు చెల్లించి కనెక్షన్ మంజూరు చేసుకోవాలని కోరారు. నిబంధనలు పాటించని వారిపై సెస్ సంస్థ అయా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాయన్నారు.

## కొలిపాక నర్సయ్యకు ఘన సన్మానం



పెద్దపల్లి, (ప్రభాతవార్త)

పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్యకు పెద్దపల్లి పట్టణ ముదిరాజ్ కులస్తులు ఘన సన్మానం చేశారు. పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొలిపాక నర్సయ్యతోపాటు, అతని కుమారుడు 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్‌ను ఆదివారం స్థానిక పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక కార్మికులు, ముదిరాజ్ కులస్తులు అందరూ కలిసి అధ్యక్షునిగా తనను ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ సాయం అయినా తనవంతుగా చేస్తానని, సొసైటీకి సంబంధించి సంఘం ఏ సమస్య అయిన తన దృష్టికి వస్తే వారి సమస్య పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. కులానికి ప్రభుత్వం నుంచి వచ్చే ఏ లోన్లైనా తనవంతుగా ప్రతి ఒక్కరికి అందేటట్లు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, పట్టణ ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## ఒకే కాలేజీ బ్రాండ్ పేరుతో వందల కాలేజీలు

### - అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి

పెద్దపల్లి, (ప్రభాతవార్త)



ఒకే కాలేజీ బ్రాండ్ పేరుతో వందల కాలేజీలు కొనసాగుతున్నాయని, అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ కళాశాలల యాజమాన్యాలు చేస్తున్న అడ్మిషన్ల దందాపై వెంటనే చర్యలు చేపట్టాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విభాగ్ కన్వీనర్ అజయ్ సంబంధిత ఇంటర్మీడియట్ బోర్డు అధికారులను డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన విద్యా సంవత్సరానికి మరో రెండున్నర నెలలు సమయం ఉన్నప్పటికీ కొన్ని ప్రముఖ విద్యా సంస్థలు ఇప్పటికే 90శాతం అడ్మిషన్లను పూర్తి చేశాయని తెలిపారు. కేవలం అడ్మిషన్ ఫీజు పేరుతో రూ. 20వేల వరకు వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్ కళాశాలల్లో పెద్ద ఎత్తున దందా నడుస్తున్నప్పటికీ ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, పైగా కళాశాల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బోర్డు అధికారులు స్పందించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇంటర్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్లు చేపట్టాలని అజయ్ స్పష్టం చేశారు. లేకపోతే ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ కళాశాలలో సోమవారం నుండి నిర్వహించతలపెట్టిన ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిరమిడ్ సేవాదళ్ నిర్వాహకులు యాదగౌడ్ కోరారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారం రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులు సాయంత్రం 6గంటల నుండి 8గంటల వరకు జరుగనున్నట్లు వివరించారు. ధ్యానం వలన చక్కటి ఆరోగ్యం ప్రాప్తిస్తుందని, వ్యాధి నిరోధక శక్తి అద్భుతంగా పెరిగి, మానసిక ఆందోళనలు, ఒత్తిడులు తొలగి, చక్కటి మనశ్శాంతి లభించడంతో పాటు ధ్యానం ద్వారా తదితర ఎన్నో లాభాలు కల్గుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.

# మత్స్యసంపదను దోచుకుంటున్న మెగా కంపెనీ యాజమాన్యం

మంథని - ప్రభాతవార్త

మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులోని సరస్వతి పంప్‌హౌజ్ కెనాల్ గోదావరి నీటిలో ఉన్న చాపలను స్థానిక మత్స్యకారులు పట్టు కోవటానికి వెళ్లగా మెగా కంపెనీ యాజమాన్యం, సెక్యూరిటీ వారిని అడ్డుకుని భయాందోళనకు గురిచేస్తున్నారని మత్స్యకారులు పేర్కొన్నారు. అదేవిధంగా మెగా కంపెనీ యాజమాన్యం ఇక్కడ చేపలు పట్టుకుని హైదరాబాద్‌కు తరలిస్తూ విక్రయిస్తున్నారని దీనితో మత్స్యకారులు ఆర్థికంగా చితికిపోవాల్సి వస్తుందని వారుపేర్కొన్నారు. శనివారం పంప్‌హౌజ్ కెనాల్‌లో మెగా కంపెనీ వారు చేపలు పడుతుంటే మత్స్యకారులు వెళ్లి అడ్డుకున్నారని కాగా వారి సెక్యూరిటీ సిబ్బంది మత్స్యకారులపైన దాడులు చేస్తూ ప్రాజెక్టు మాది దీనిలోని చేపలు మావి దిక్కున్న చోట చెప్పుకొండి అంటూ బెదిరిస్తున్నారని వారు తెలిపారు. మత్స్యకారులకు అన్యాయం చేస్తున్న మెగా అధికారులపైన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, మత్స్యకారులు



సాదుల సదానందం, సాదుల కృష్ణ, సాదుల శ్రీనివాస్, ఊదరి నాగరాజు, కోంతం సదానందం, ఊదరి శివ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును సన్మానించిన ముదిరాజ్ సంఘ నాయకులు

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ జాతీయ మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా నియమించబడ్డ మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును మంథని ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం సన్మానించారు. హైదరాబాద్‌లోని ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్లలో ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రిని సన్మానించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటులో మంత్రి శ్రీధర్‌బాబు కీలక పాత్ర పోషించారని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలు శివ, మాజీ వార్డు సభ్యుడు



ముదిరాజ్ సంఘం మహాసభ మండల అధ్యక్షుడు గుండా రాజు,భయ్య లింగయ్య,నరెడ్ల కిరణ్, నడిపి రాజయ్య,అట్టెం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు కడియం తీరని ద్రోహం

**-మాదిగలకు మొండిచేయి చూపిన కాంగ్రెస్**

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగ నాయకులకు తీరని ద్రోహం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ ఆరోపించారు.ఆదివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద క్రిష్ణ మాదిగ మాట్లాడుతూ కడియం శ్రీహరి తన 40ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడు మాదిగలను రాజకీయంగా ఎదగ నివ్వకుండా అణగద్రొక్కాడని అన్నారు.



ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగ బిడ్డలైన స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కడియం శ్రీహరి కారణంగానే బిఆర్ఎస్ పార్టీని వీడారని అన్నారు.తాటికొండ రాజయ్యకు స్టేషన్ ఘనపూర్ టికెట్ రాకుండా అడ్డుకుని తానే టికెట్ తెచ్చు కున్నాడని, ప్రస్తుతం లోకసభ ఎన్నికల సమ యంలో సిటింగ్ ఎంపీ పసునూరి దయా కర్‌కు, ఆరూరి రమేష్‌కు రాకుండా తన కూతురు కడియం కావ్యకు టికెట్ తెచ్చుకొని అవకాశ వాదంతో వారికి అన్యాయం చేసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారని విమర్శించారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రంలో మాదిగలకు మొండిచేయి చూపిందని విమర్శించారు.రాష్ట్రంలో ఎస్సీలలో అత్యధిక సంఖ్యలో మాదగలు ఉన్నా ఒక్క ఎంపీ సీటు కేటాయించలేదన్నారు.నాగర్ కర్నూర్ లోకసభ స్థానంలో ఎస్సీలలో మాదగలు ఎనభై శాతం ఉంటే మాలలకు కేటాయించారని,పెద్దపల్లి లోకసభ స్థానంలో ఎస్సీలలో 75శాతం ఉన్న మాదిగలకు కుటుంబ మాలలకే టికెట్ కేటాయించారన్నారు. ప్రస్తుతం వరంగల్ లోక్ సభ స్థానంలో కూడా బైండ్ల సామాజిక వర్గంగా చెప్తున్న కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు టికెట్ కేటాయించారని అన్నారు. ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో మాదిగలు గుణపాఠం చెప్పేదుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంకు విశేష స్పందన

ప్రభాతవార్త-బాలసముద్రం:

టిఎస్ఆర్టీసీ వరంగల్ వన్ డిపోలో ఆదివారం జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంకి విశేష స్పందన లభించిందని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రయాణికుల సమస్యలు తెలుసుకునేందుకు డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ ఫోన్ ద్వారా వచ్చిన ప్రయాణికుల యొక్క సూచనలను సలహాలను నమోదు చేసుకున్నారు.హనుమకొండ నుండి నిజామాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ సర్వీస్ సిద్ధిపేట ముల్కనూర్ హుస్నాబాద్ మీదుగా నడపాలని ముల్కనూర్ నుండి సురేందర్ రెడ్డి కోరారు.సమాధానంగా డిపో మేనేజర్ ఇట్టి సలహాను హుస్నాబాద్ డిపో మేనేజర్‌కి బదిలీ చేస్తామని వన్ డిపో మేనేజర్ తెలియజేశారు.ముల్కనూర్ నుండి హైదరాబాద్‌కు వయా సిద్దిపేట జేబీఎస్ మీదుగా ఎక్స్‌ప్రెస్ బస్సు నడపాలని ముల్కనూర్ వాసి సురేందర్ రెడ్డి కోరారు.ఇట్టి సలహాను హుస్నాబాద్ డిపో మేనేజర్‌కి బదిలీ చేస్తామని వన్ డిపో మేనేజర్ తెలియజేశారు.మడికొండ ఆర్చ్ వద్ద బస్సులు ఆపట్లేదని కండక్టర్లకు డ్రైవర్లకు సలహాలు సూచనలు ఇవ్వమని మడికొండ నుండి సోమేశ్వర్ కోరారు.ఇట్టి ప్రశ్నకు సమాధానంగా సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ చేస్తామని డిపో మేనేజర్ తెలియజేశారు.హనుమకొండ నుండి శ్రీశైలంకు



ఎక్స్‌ప్రెస్ మరియు డీలక్స్ బస్సులు నడపాలని బాలసముద్రం నుండి కౌశిక్ కోరారు.ఇట్టి ప్రశ్నకు ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు అన్నారు.

చొప్పదండి వార్త

## కుమారుని జన్మదినం సందర్భంగా వృద్దులకు అన్నదానం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణానికి చెందిన బంగారం వ్యాపారి నిఖిల్ జ్యూవెల్లర్స్ యజమాని లింగం నారాయణ అతని కుమారుడు నిఖిల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆనాద వృద్దాశ్రమంలోని వృద్దులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుమారుని జన్మదినోత్సవాన్ని వృద్దులు అనాధలకు, వృద్దులకు అన్నదానం చేయటం పట్ల ఆనాదాశ్రమ నిర్వాహకులు వ్యాపారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మదినోత్సవాలు గాని ఇతర మంచి సందర్భాల్లో ఆనాద వృద్దాశ్రమాల్లో ఉండేవారికి అన్నదానం లాంటి కార్యక్రమాలు చేయాలని వారు కోరారు.

## విద్యుత్‌షాక్‌తో వివాహిత మృతి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన బోగరి లక్ష్మి (44) అనే వివాహిత మహిళ ఆదివారం విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందింది. పోతారం గ్రామంలో బంధువుల ఇంట్లో వివాహానికి వచ్చిన లక్ష్మి ఇంట్లో ఉన్న మహారాష్ట్ర ఇనుప కూలర్‌కు తగలటంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతిచెందింది. ఆమె సోదరుడు లక్ష్మినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నారు.



## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

వరంగల్ కార్పోరేషన్, మార్చి 31 ప్రభాతవార్త :

ఏప్రిల్ 1వ తేదీ(సోమవారం) జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యుఎంసీ కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.

## సైలాని బాబా దర్గాలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామంలోని సైలాని బాబా దర్గాలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆదివారం తెలంగాన రాష్ట్ర ఫైనాన్స్ కార్పో రేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజ య్యతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లా ఆశీస్సులతో పరకాల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరుకున్నారు.



# లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం

ః డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 31:*

లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరమని ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమీషన్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. అదివారం హాలియాలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి, అయన వారసుడు నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న రగువీర్‌రెడ్డిని గెలిపించేందుకు మేదావులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వా నికి సంబంధించిన జీవోను అందరికి అన్‌లైన్ విధానంలో అందుబాటుల ఉండేలా, అన్‌లైన్ విధానంలో అర్‌టీఐ ధరకాస్తుల స్వీకరి స్తున్నందుకు సీఏం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసు కోవడం అభినంద నీయమన్నారు. దేశ సమగ్రత ను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, లౌకికవాదం, సమానత్వం, రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన



అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నా యి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ విజన్‌ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలిఇచే బాధ్యత తీసుకోవాలన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణమన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి , అధారపడి ఉందని దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని కోరారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, అదిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరూ కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేదావి వర్గం అలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేమని, కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుందన్నారు. నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కోటగిరి దైవాదినం, బైరు సైదులుగౌడ్, కూరాకుల రవి, చిత్రం శ్రీనివాస్, గండమల్ల జయంత్, శోభన్‌బాబు, అనంత్‌ప్రకాష్, అబ్రర్, కర్నెకుంట రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## మృతుని చెల్లికి తీవ్ర గాయాలు

**దేవరకొండ, మార్చి 31, ప్రభాతవార్త:** దేవరకొండ మండలం మైనంపల్లి బ్రిడ్జి వద్ద శనివారం సాయంత్రం 7.30 ని.లకు సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చందంపేట మండలం



బొల్లారం గ్రామానికి చెందిన నేనావత్ అశోక్ (20) అనే యువకుడు మృతి చెందగా, మృతుని చెల్లెలు మౌనికకు తీవ్ర గాయాలయ్యాయి. సిఐ నరసింహులు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ నుండి చందంపేట మండలం బొల్లారం గ్రామానికి అశోక్ చెల్లెలితో కలిసి టిఎస్ 05 ఎఫ్ఏ2636 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మైనంపల్లి బ్రిడ్జి వద్ద డిండి వైపు నుండి టిఎస్ 34 టిబి 1746 నెంబర్ గల ఆటో అతివేగంగా దేవరకొండ వైపు ఎదురుగా వచ్చి ద్విచక్ర వాహానాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడు నేనావత్ అశోక్ తలకు బలమైన గాయం కాగా చెల్లెలు మౌనికకు తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అశోక్ పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు హైద్రాబాద్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అశోక్ ఆదివారం మృతి చెందాడు, మృతుని అన్న నేనావత్ శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం నాల్గవ వార్షికోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*గుర్రంపోడ్, మార్చి 31, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నియోజకవర్గం, గుర్రంపోడ్ మండలం ఆరెగూడెం (లక్ష్మిదేవిగూడెం)లో శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం నాల్గవ వార్షి కోత్సవం ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో చివరి రోజున ఆంజనేయ స్వామికి సింధూరాభిషేకం, పట్టువస్త్రాలు సమర్పించిన గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటి సభ్యులు ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు బుసిరెడ్డి పాండురంగారెడ్డి నిర్వ హించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ ఎంపిపి మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, దైద నాగేశ్వర్ రెడ్డి, మారం రామిరెడ్డి, దైద మోహన్‌రెడ్డి, చింతా రెడ్డి గోవర్ధన్‌రెడ్డి, చింతారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మామిడి గిరి, దైద మధుసూదన్ రెడ్డి, బండిమీది రమేష్, దైద రమణారెడ్డి, దైద చంద్రశేఖర్‌రెడ్డి, దైద రవీందర్‌రెడ్డి, కుందూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఉమ్మెత్తల సురేందర్‌రెడ్డి, దైద సునీల్‌రెడ్డి, పోలె



చిరంజీవి, చింతారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతారెడ్డి జయేందర్‌రెడ్డి, దైద పవన్‌రెడ్డి, చింతారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, చింతారెడ్డి నరేందర్ రెడ్డి, షేక్ ముస్తాఫ, కున్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం లింగస్వామి, వంగాల భాస్కర్‌రెడ్డి, కోటి, అనిల్ రామకృష్ణారెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ గ్రంధాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్‌కు ఘన సత్కారం


*చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త*



గ్రంధాలయం వల్ల సమాజానికి ఎంతో ఉపయోగం ఉందని తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారం గ్రహిత గ్రామీణ గ్రంధాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్‌లోని చౌటుప్పల్ షాపింగ్ కాంప్లెక్స్ జ్యోతిష్య కార్యాలయంలో అందోజు నాగభూషణము అధ్యక్షతన గ్రంధాలయాలు ఉపయోగాలు కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్‌ను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పరిశోధకులు కూరేళ్ల నర్సింహాచారి, ఐలయ్య, పోలోజు రాజు, వెంకటాచారి, ఐలయ్య, పోలోజు రాజు, వెంకటాచారి, పంతంగి మధు, గోపికృష్ణ, శ్రీశైలం, అక్షయ, ఉమారాణి, హరినాధ్, శంకరాచారి తదితరులున్నారు.

# మత్స్య సొసైటీ ఏర్పాటుకు గ్రామ మత్స్యకారుల ఏకగ్రీవ తీర్మాణం

*బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన ముదిరాజ్ మత ్స్య కారులు ఆదివారం సమావేశమై ముదిరాజ్ మత్స్యకారుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర భంగా బిఆర్ఎమ్మెస్ రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో భువనగిరి జిల్లాలోని వేరువేరు మండలాలకు చెందిన ఊర్లల్లోని చెరువులను కలుపుతూ ఏర్పాటు చేసిన భువనగిరి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో ఈ గూడూరు గ్రామానికి చెందిన చెరువు కూడా ఉందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన గ్రామ పంచాయతీలోని చెరువులు, కుంటలను కలుపి నూతన మత్స్య సొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉందంటూ ఈ ఊరి మత్స్యకార కుటుంబాలు తమకు రపత్యేక సొసైటీ కావాలని ఎన్నో ఏళ్ల నుంచి కొరుతున్నారు. ఈ విషయంపై జిల్లా మత్స్యశాఖ అధికారులు సత్వరమే గూడూరు మత్స్య పారిశ్రామిక సంఘంను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న బువనగిరి మత్స్య సొసైటీ పాలకమండలి స్పందించి ఇట్టి ఊర చెరువుకు మత్స్య సొసైటీ ఏర్పాటు సహకరించి నో-ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా గూడూరులోని పోచమ్మ దేవాలయంఓ ముదిరాజ్ మత్స్యకార కులంలోని కుటుంబాల సమావేశమై ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ కార క్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల అశోక్, టిఆర్ఎమ్మెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిట్టబోయిన రమేష్, తుపాకి మహేష్, ఆంకర్ల శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్, తుపాకి రాజు, శేఖర్, కుషంగుల దశరథ, రాములు, భాస్కర్, పెంటయ్య, శ్రీను, పాండు, బాలరాజు, చిన్న శ్రీనివాస్, పెంటయ్య, రాజేశ్వరీ, సుజాత, రజిత, వరలక్ష్మీ, సువర్ణ, రాములమ్మ, లక్ష్మీ, కవిత, బాలమణి, మాధవి, పుష్ప, జంగమ్మ, స్వప్న తదితరులున్నారు.

# అన్యాక్రాంతమైతున్న భూదాన్ భుములను రక్షించాలి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 31 ప్రభాతవార్త*




అన్యాక్రాంతమౌతున్న భూదాన భుములను రోఇంచాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సర్వోదయ మండలి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాక్రాంతం అవుతున్న భూదాన్ భూముల రక్షణకు వెంటనే తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గాంధీ భవన్‌లో ఉంటూ అక్కడే ఆంధ్రప్రదేశ్ భూదాన్ బోర్డు పేరుతో ఆఫీసు పెట్టి ఇప్పటికీ పాత తేదీలల్లో తెలంగాణ, ఆంధ్ర ప్రాంత ప్రజలకు ప్రొసీడింగ్స్ ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్న గున్నా రాజేందర్‌రెడ్డిపై సిఐడి కేసు నమోదైన స్టేతో తప్పించుకుని తిరుగుతన్నారన్నారు. ఇప్పటికీ నేనే అధ్యక్షుడినని చలామణి అవుతున్నాడని, గాంధీ భవన్ నుంచి తరిమివేయాలన్నారు. అనతంరం సర్వోదశ మండలి జిల్లా కన్వీనర్‌గా ఆంబోతు రఘుపతి నాయక్, కో-కన్వీనర్‌గా గడ్డం యాదగిరిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏపూరి సతీష్, రెడియా నాయక్, పాండు, మోత్యా, సక్రి, నరేష్, శ్రీను తదితరులున్నారు.

# 30 ఏళ్ల తర్వాత కుటుంబికుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన చింతల రామచంద్రారెడ్డి-రాధమ్మ దంపతుల కుటుంభికులు 30 ఏళ్ల తర్వాత ఆదివారం ఆందోల్ మైసమ్మ ఆలయం ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు తరాల కుటుంబ సభ్యులు ఆత్మీయం గా పలకరించుకుంటూ సుమారుగా 150 మంది మనువరాలు, మనుమల్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చింతల యాదిరెడ్డి-లక్ష్మమ్మ దంపతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శాలివాహన (కుమ్మరి) సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


చిట్యాల రూరల్, మార్చి31, ప్రభాతవార్త: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శాలివాహన (కుమ్మరి) సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆ సంఘం భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు, సభ్యులు సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా అరూరి జానయ్య, ఉపాధ్యక్షులుగా అరూరి నర్సింహ్, ప్రధాన కార్యదర్శిగా అరూరి జంగయ్య, డైరెక్టర్లుగా అరూరి రాములు, అరూరి లింగస్వామి, అరూరి రమేష్, అరూరి శ్రీను, బొడ్డుపల్లి శ్రీకాంత్, ఏరుకొండ బసవయ్య అరూరి ధనుంజయ, అరూరి స్వామిలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడు అరూరి జానయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, కుమ్మరి కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అరూరి వీరయ్య, మాజీ



ఎంపిటిసి సభ్యుడు అరూరి శ్రీను, సంఘం సభ్యులు నాయకులు అరూరి శ్రీశైలం, అరూరిశివ, అరూరి ఎట్టయ్య, మల్లయ్య, పెంటయ్య, లింగయ్య, స్వామి, లక్ష్మీనర్సు, జానయ్య, నర్సింహ, రాము, కుల సంఘం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. .

## గ్రామ శాఖ ఏర్పాటు

నార్కట్‌పల్లి మార్చి 31 ప్రభాతవార్త



మండలంలోని శాపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి గౌడ్ మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా భాషపాక విజయ్ , ప్రధాన కార్యదర్శిగా మాంద్ర పెద్దగొల్ల రమేష్, ఉపాధ్యక్షుడు సాగర్ల యాదయ్య, పొన్నెబోయిన లింగయ్య, కార్యదర్శులు బొడ్డుపల్లి యాదయ్య, యువజన విభాగం అధ్యక్షుడు సుంకరబోయిన సతీష్, ప్ర.కార్యదర్శి పొన్నెబోయిన నరేష్, పోలోజు వెంకన్నలను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నిమ్మనగోటి వెంకన్న, నిమ్మనగోటి లింగయ్య, మాగి నాగరాజు, భాషపాక ఇద్దయ్య, సిలిగిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోలి సాగర్ రెడ్డి, కంచి పాపయ్య, కన్నెబోయిన స్వామి, కన్నెబోయిన శ్రవణ్, ఉడుతల వెంకన్న, జాల ముకుందం, గోలి రాజశేఖర్ రెడ్డి, బరిగెల పరమేశ్, ఏర్పుల ఏషోబు, చింత నర్సింహ్మా, మాగి కృష్ణ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జానయ్యను కాపాడిన తోటి గీతకార్మికులు

నార్కట్‌పల్లి మార్చి 31 ప్రభాతవార్త



తాడును చుట్టుపట్టడానికి తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు మొకు జారి తలకిందులైన గీత కార్మికుడు రాచకొండ జానయ్య గౌడ్‌ను తోటి గీత కార్మికులు కాపాడిన సంఘటన ఆదివారం నార్కట్‌పల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జానయ్య మొకు జారి తలకిందులుగా అయ్యి సహాయం కోసం ఎదురు చూడసాగగా అక్కడే ఉన్న ఉడతల స్వామి గౌడ్, అనంతుల నాగరాజు గౌడ్‌లు అత్యంత ధైర్య సాహసాలతో చెట్టు ఎక్కి జానయ్యను జాగ్రత్తగా క్రిందకు దింపారు.వారిరువురి సాహసంతో జానయ్యకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కాపాడడం జరిగింది.

## బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కేతేపల్లి, మార్చి 31,ప్రభాతవార్త:



బిజెపి భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలవాలి అని గుడివాడ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తర్లోజు నర్సింహచారి, మల్లేష్ పొడిశెట్టి రవి వెంగలి గోపి, ఉపేందర్,జానీ, శివ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి





- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భగత్

- ఎండిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

- 100 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో విఫలం

**నిడమనూరు, మార్చి 31, ప్రభాతవార్త:** మాజీ సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం నిడమనూరు మండలం కేంద్రంలోని వేంపాడు గ్రామంలో ఎండిన పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో విఫలమైందని వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగం పట్ల రైతుల ప్రయోజనాలు కాపాడడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులైనా నేటికి రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, పూర్తిస్థాయిలో రైతుబంధు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎడమ కాల్వ నీటితో చెరువులను, కుంటలను నింపి రైతుల పంటలను ఆదుకునేందుకు ప్రభుత్వానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 76 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తే అందులో 30 శాతం పంట పొలాలు ఎండిపోయ్యాయన్నారు. పంటలు ఎండిపోవడానికి, రైతు నష్టపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు. ఎండిపోయిన ప్రతి ఎకరానికి ప్రభుత్వం రూ. 25 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. మోసపూరిత వాగ్దానాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కేసీఆర్ ఆరోగ్యం పూర్తిగా సహకరించకపోయిన ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలనే జనగామ సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో బస్సు యాత్ర చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, కట్టబోయిన గురువయ్య, పోలె డేవిడ్, మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, గౌరవ సలహాదారుడు బొల్లం రవి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, కేశబోయిన జానయ్య, ఎంపీటీసీ నారాయణ, నల్లబోతు వెంకటేశ్వర్లు, అర్వ స్వాతి, అశోక్, అల్లం శ్రీను, భాస్కరి నారాయణ, గన్నెపాక లక్ష్మయ్య, అన్నెబోయిన కొండల్ తదితరులు ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన జడ ఉపేందర్ కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకలు, సంతాప కార్యక్రమాల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట గ్రామ వాస్తవ్యులు నమిలే మచ్చేందరన, విజయ్ కుమార్‌ల ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ఫోటోలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-వివాహ వేడుకల్లో పాల్గొన్న బీర్ల

రాజాపేట మండలం పాముకుంట గ్రామ కాంగ్రెస్ నాయకుడు కొలిపాక వెంకటన్ నర్స్ కూతురు వివాహం ఆదివారం జరగగా హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నూతన దంపతులను ఆశీర్వదించారు. మండల నాయకులు బత్తిని పాండు, రంగ నరేష్, మాజీ సర్పంచ్ రంగ వీరస్వామి, ఎండి.షరీఫ్, జూనియర్ షరీఫ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## నేడు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

కట్టంగూర్, మార్చి 31, ప్రభాతవార్త

కట్టంగూరు మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మండల తహసిల్దార్ గుగులోతు ప్రసాద్ లు ప్రారంభిస్తారని ఎపియం కస్పరాజు సైదులు ఆదివారం తెలిపారు. ఈమేరకు ఏపీఎం అందజేసిన వివరాల ప్రకారం మండలంలోని అయిటిపాముల, చెరువు అన్నారం, కురుమర్తి, ముత్యాలమ్మగూడెం, మునుకుంట్ల, ఈదులూరు, నారెగూడెం, పరడ తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు.

## బిఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా నేరెళ్ల ప్రభుదాస్

చండూరు,31మార్చి,(ప్రభాతవార్త):



బహుజన సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా చండూరు మండలం దోనుపాముల గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రభుదాస్ నియమితులయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ శనివారం జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర,జిల్లా,మండల అసెంబ్లీ నాయకుల పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర కోఆర్డినేటర్ మంతపురి బాలన్న, ఉపాధ్యక్షులు దాగిళ్ల దయానంద్, ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని,కార్యదర్శులు ఉన్నారు.ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ బిఎస్పీ జిల్లా నాయకత్వం తనపై నమ్మకంతో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా బాధ్యతలు అప్పగించి నియామక పత్రాలు అందించారని ,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ,అన్ని వర్గాల పేద ప్రజలకు అండగా ఉంటానన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సైనికుల్లా పని చేయాలి

...పందుల సత్యం గౌడ్



**చండూరు,31మార్చి,ప్రభాతవార్త:** ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలని చండూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అన్నారు. ఆదివారం చండూరు పట్టణంలో గల పలు బూత్ కమిటీలకు అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేసి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, పథకాలు అందేలా కృషి చేయాలన్నారు.205 బూత్ కమిటీ అధ్యక్షుడిగా పల్లెగోని చంద్రమౌళి,206 బూత్ అధ్యక్షుడిగా దుస్స గణేష్,207బూత్ అధ్యక్షుడిగా దోటి శివకుమార్,209 కల్లెట్ల పెద్ద పాండు, 212 చెరుపల్లి కృష్ణ,214 తరికంటి రాజు,215బూత్ కమిటీ అధ్యక్షుడిగా సంపత్ భూపతి రెడ్డిలను నియమించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి వీరేశం,రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ బోడ ఆంజనేయులుగౌడ్, తడకమల్ల శ్రీధర్,కటికం నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి అవిశ్వాస తీర్మాణంలో సిపిఐ(ఎం)ది తటస్థ వైఖరే!

ప్రకటించిన ఆ పార్టీ మండల కమిటీ

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 31 (ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల పరిషత్ అధ్యక్షులు గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డిపై నేడు నిర్వహించనున్న అవిశ్వాస తీర్మాణ బలనిరూపణలో సిపిఎం తటస్థ వైఖరిని అవలంభించాలని సిపిఎం మండల కమిటీ నిర్ణయించినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారిలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గీతంలో ఎంపిపి గుత్తా ఉమాదేవిపై టిఆర్ఎస్ ఎంపిటిసీలు అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు సిపిఎంతో ఎట్లాంటి సంప్రదింపులు జరగకుండా సొంతంగానే నిర్ణయం తీసుకున్నారన్నారు. నేడు జరగనున్న అవిశ్వాస బల నిరూపణలో బిఆర్ఎస్‌కు సంఖ్యాపరంగా ఒక్కరు తక్కువ ఉండటంతో సిపిఎంను బల నిరూపణలో పాల్గొనాలని బిఆర్ఎస్ కోరుతుందన్నారు. నేడు జరగనున్న బల నిరూపణలో సిపిఎం ఇటు కాంగ్రెస్‌కు, అటు బిఆర్ఎస్‌కు ఎవ్వరికి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా ఉండాలన్నదే మా పార్టీ మండల కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణం

..కొనసాగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

చింతపల్లి,31మార్చి,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలంలో గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ కొండపైన ఉన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా వెంకటేశ్వరస్వామి కొండపైన బ్రహ్మోత్సవాలలో భాగంగా వేద బ్రాహ్మణులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వందలాదిగా భక్తులు తరలి వచ్చి తేరు లాగారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.కాలసర్ప దోష నివారణకు వేద బ్రాహ్మణులు సర్ప దోష నివారణ హోమాలు నిర్వహించారు.కొండపైన సాయంత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా,వైభవంగా నిర్వహించారు.మాల్ వెంకటేశ్వర నగర్ ఉడిపి హోటల్ యజమాని మంజు దంపతులు,చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి,ఆకుల బాలనారాయణ,హరిత దంపతులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి ముత్యాల తలంబ్రాలు శ్రీ కలియుగ హరిహర క్షేత్రం విజయమూరు వారు సమర్పించారు.కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు శ్రీనివాస్ ఆచార్యులు,పవన్ శర్మ,పాండియన్ ,మానాల, శ్రీనివాస్ సరస్వతి తదితరులు ఉన్నారు.

## సంవత్సరం అంత పండగలు

ఒక రోజేలో మన లిటిల్ బడ్స్ హైస్కూల్‌లో..

బీబీనగర్, మార్చి 31 (ప్రభాతవార్త



సాధారణంగా మన తెలుగు సంవత్సరాది ఉగాది మొదలుకుని సం.రం చివర పండుగా హోళీతో ముగింపు పలికే పండుగ వాతావరణాన్ని బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ ఉన్నత పాఠశాలలో ఒక్క రోజులోనే విద్యార్థులు ఉగాది, శ్రీరామనవమి, రాఖీ, బోనాలు, వినాయక చవితి, బతుకమ్మ, దసరా, దీపావళి, పీర్ల పండుగ, కృష్ణాష్టమి, క్రిస్మస్, సంక్రాంతి, శివరాత్రి, సమ్మక్క సారక్కల జాతరలను ఏర్పాటు చేసి, వాటి విశిష్టతలను తెలుపుతూనే ఈ పండుగలను సెలబ్రేట్ చేసుకుని ఒక్క నూతన ఒరవడిని ఏర్పారిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కో ప్రత్యేక ఉంది అని, ఇలా అన్ని పండుగలు ఒక్కరోజునే నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, సహజంగా పండుగలు అంటేనే అంతకు ముందు రోజు వరకు పడ్డ కష్టాన్ని అంత మరిచిపోయి, పండుగరోజు అంత ఆనందంగా ఉంటారని, అలాంటిది సం.రానికి సరిపోయే ఆనందం అంత ఒక్కరోజు మా పాఠశాలలో ఏర్పాటు చేయడం మాకు ఇంకా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుక్క కాశీ విశ్వనాథ్, ఉపాధ్యాయులు ఎలుగల నరేందర్, రామూర్తి, మంజుల, శ్యామల, హిమబిందు, సుప్రజ, చంద్రకళ, నిర్మల, జ్యోత్స్న, మానస, సునిత, లక్ష్మీ, వైదేహి, రూప, పార్వతి, వీణ, గీత, దీప, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు తదితరులున్నారు.

## పండితాపురం పశువుల సంత వేలం లేనట్లే..!

కామేపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన కామేపల్లి మండలం కొమ్మినే పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల వారాంతపు సంత బహిరంగ వేలం నిలిచిపోయింది.ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఎన్నికల కోడ్ వస్తుందనే ఆలోచనతో సంబంధిత అధికారులు మార్చి 4న, 11న,తేదీన వేలం నిర్వహించిన ప్రభుత్వ మద్దతు ధర రూ.2,40,11,840లు రాకపోవడంతో వాయిదా వేశారు.

## ఎంపిపిపై అవిశ్వాసం దురదృష్టకరం

..బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్


మర్రిగూడ,31మార్చి,(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ ఎంపిటిసిలు కాంగ్రెస్ ఎంపిటిసిలతో కలిసి ఎంపిపిపై అవిశ్వాసం పెట్టడం దురదృష్టకరం అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ,కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్టుగా కొట్లాడుతూ ఉంటే మర్రిగూడ మండల బిఆర్ఎస్ ఎంపిటిసిలు కాంగ్రెస్ ఎంపిటిసిలతో కలిసి అవిశ్వాసం పెట్టడం చాలా బాధాకరం అని,పార్టీ ప్రతిష్టను గంగలో కలుపుతున్నారని లింగం గౌడ్ అన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం

మర్రిగూడ,31మార్చి,(ప్రభాతవార్త):



మండలంలోని తుమ్మడపల్లిలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అలివేలు మంగ పద్మావతి సమేతంగా రథంపై కొలువుదీరిన వెంకటేశ్వరస్వామివారికి ప్రజలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదేవిదంగా గర్భగుడిలో మూల విరాట్‌కు పూజలు చేశారు. నిర్వహించారు.రథాన్ని లాగడానికి యువకులు పోటీ పడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ,మాజి సర్పంచులు అయిలి లక్ష్మినరసింహ,కొట్టం మాధవి రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ గోవర్ధన్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టం శివ యాదవ్,మాజి ఉప సర్పంచ్ కొట్టం మల్లేష్, నాయకులు చల్లా పాండురంగారావు, కొట్టం లింగయ్య, యాదగిరి, చల్లం వెంకటేష్,బద్రి యాదవ్, చింటు,గణేష్, శ్రవణ్, శ్రీనివాస్, యాదయ్య, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

దేవరకొండ, మార్చి 31, (ప్రభాతవార్త):




దేవరకొండ పట్టణంలోని మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. పేద ప్రజలకు మంచినీటి సరఫరా చేయడం పట్ల మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జాల నరసింహారెడ్డి, సిరాజ్‌ఖాన్, లోకసాని శ్రీధర్ రెడ్డి, రహత్ అలీ, కిన్నెర హరికృష్ణ, సుభాష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల కనీస వేతనం పెంపు

కామేపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త):

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు కనీస వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం రూ.300లుగా నిర్ణయించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2023-24) కనీస వేతనం రూ.272లుగా అమలు చేస్తున్నారు.దానికి అదనంగా మరో రూ.28 జోడించి ఏప్రిల్ నుంచి మొదలయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో (2024-25) రూ.300లు ఇవ్వనున్నారు.

# మల్లికార్జునస్వామిని దర్శించుకున్న బండి సంజయ్



- ప్రజలు చల్లంగా ఉండాలని ప్రత్యేక పూజలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊటూర్ గ్రామంలో గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎదులగుట్ట మల్లికార్జునస్వామి, పట్నాలు బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా వైభవంగా నిర్వహించారు. ఆదివారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మల్లికార్జునస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని బండి సంజయ్ వేడుకున్నట్లు తెలిపారు. ముందుగా బ్రహోత్సవాలకు విచ్చేసిన బండి సంజయ్‌కుమార్‌కు, యాదవ సంఘం, బీజేపీ గ్రామశాఖ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఊటూరులో యాదవసంఘం ఆధ్వర్యంలో ఐదురోజులపాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. గ్రామస్థులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చ రవీందర్, ప్రవీణ్, గంగాదేవి శ్రీనివాస్, దయ్యాల నాగరాజు, శ్రీనివాస్, అజయ్, గణేష్, సంజయ్, అనిష్, కళ్యాణ్, రాజు, శ్రీనివాస్, కుమారస్వామి, రాకేష్, పాకాల పురుషోత్తంరెడ్డి, రాజిరెడ్డి, రమేష్, తదితరులు ఆపాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనే అగ్రస్థానం

- పంచాయితీల పరిధిలో 6 కోట్ల 92 లక్షల వసూల్



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 31, ప్రభాతవార్త :** వసూళ్లలో రాజన్న సిరిసిల్ల జిల్లా టాప్‌లో ఉంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే పన్నులు వసూలు చేయడంలో జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. గ్రామ పంచాయితీలలో ఆస్తి పన్ను వసూళ్లలో జిల్లా మొదటి స్థానంలో ఉంది. మార్చి 30, 2024 నాటికి వసూలు చేసిన ఆస్తి పన్ను వివరాల నివేదిక ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయితీల పరిధిలో 7 కోట్ల 5 లక్షల రూపాయల ఆస్తి పన్ను వసూలుకు లక్ష్యం కాగా 6 కోట్ల 92 లక్షల రూపాయలను వసూలు చేసి 98.19 శాతం ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగింది. రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఆస్తి పన్ను వసూలు చేసిన జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానంలో ఉండగా ఇంకా 13 లక్షల ఆస్తి పన్ను వసూలు చేయడానికి అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారు.

### పెండింగ్ ఆస్తి పన్ను వసూలుకు కృషి చేయాలి
### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 13 లక్షల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేయడానికి అధికారులు, సిబ్బంది ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. ఆస్తి పన్ను వసూళ్ల అంశంలో రాష్ట్రంలోనే మొదటి అగ్రగామిగా నిలువడానికి సహరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలని కలెక్టర్ కోరారు.

# అన్నదాతను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పంట ఎండి నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి
- మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి
- ముగిసిన 36గంటల రైతు నిరసన దీక్ష



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు దేవుడెరుగు... తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వంద రోజులకే అన్నదాతను కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని, మరో ఐదు సంవత్సరాల పాటు ముందు ముందు రోజులు రాష్ట్రంలో రైతులు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందోనని మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపూర్ వద్ద గల బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి, పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన 36గంటల రైతు నిరసన దీక్ష ఆదివారం రాత్రి 8గంటలతో ముగిసింది. ఈ దీక్షలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మరో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కేవలం వంద రోజుల్లోనే 138 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, దీన్ని బట్టే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల దయనీయ పరిస్థితి అర్థమవుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో తెలంగాణ రైతాంగంలో కొత్త ఆశలు చిగురింపజేసి, రాష్ట్రాన్ని గత పదేళ్లలో సస్యశ్యామలంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీర్చిదిద్దారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కారు చీకట్లలో ఉన్న రైతు కుటుంబాల్లో కెసిఆర్ వెలుగులు నింపారని అన్నారు. మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో పాత పరిస్థితులే చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రజలు దీన్ని గమనిస్తున్నారని, ఏ సమయం ఏం చేయాలో విజ్ఞులైన తెలంగాణ ప్రజలకు తెలుసునని అన్నారు.

**రైతులచే కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ : పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతులతో కన్నీరు పెట్టిస్తుందని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిండుకుండలా కనిపించిన గోదావరికి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎడారిని తలపించేలా మార్చిందని అన్నారు. దీంతో వ్యవసాయ రంగానికి సాగునీరు అందక ఎంటలు ఎండిపోయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలనలో పరిస్థితులు మళ్లీ తెలంగాణలో ఏర్పడుతున్నాయని, దీంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని అన్నారు. ఎండిపోయిన యాసంగి పంటలకు నీళ్ల అందించి కాపాడాలని, నష్టపోయిన పంటలను పూర్తి స్థాయిలో గుర్తించి రైతులకు ఎకరాకు 25వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పండిన పంట కొనేటప్పుడు ప్రభుత్వ హామీ మేరకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లించాలని, రెండు లక్షల రుణ మాఫీ చేయాలని, ప్రభుత్వం హామీ మేరకు ఎకరాకు ఒక్కంటికి 15వేల రూపాయలు రైతు బంధు చెల్లించాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ అధికారులు రైతులపై చేస్తున్న బలవంతపు రుణ వసూళ్లను వెంటనే ఆపేయాలని, గత ప్రభుత్వం రైబీ బీమా కిస్తు ఆగస్టు 2023 వరకు చెల్లించిందని, రైతు బీమా డబ్బులు వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని, శ్రీరాంసాగర్‌లో ఉన్న నీళ్ల విడుదల చేసి తక్షణమే పంటలు కాపాడాలని, కరెంట్ కోతలను అదుపు చేసి, 24గంటల కరెంట్‌ను అందించాలని డిమాండ్ చేశారు. రైతు కన్నీరు పెడితే దేశానికే అరిష్టమని, రైతులచే కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్‌కు రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఈ నిరసన దీక్షలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, రామగుండం కార్పొరేటర్ పెంట రాజేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, దాసరి ఉష, మార్క లక్ష్మణ్, బండారి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలి

- అదనపు కలెక్టర్‌కు మాజీ మంత్రి వినతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌కు మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆదివారం వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే రైతులను ఆదుకోవాలని, రైతులను ప్రభుత్వం ఆదుకునేంత వరకు బిఆర్ఎస్ రైతులకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పు రాజ్ కుమార్, బండారి శ్రీనివాస్, ఆములె నారాయణ, దాసరి ఉష, పెంట రాజేష్ తదితరులున్నారు.

# సంక్షేమవాది రత్నాకర్‌రావు : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కోరుట్ల, ప్రభాతవార్త :** దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు సంక్షేమవాదియని ఒక నియోజకవర్గానికి పరిమితమైన నాయకుడు కాదని, యావత్ తెలంగాణ రాష్ట్రానికే రత్నంలాంటి వాడరని ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మహనేత దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు ఛాయచిత్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రత్నాకర్‌రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని, వారి సిద్ధాంతాలు నేటికి అనుసరణీయమన్నారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తన తండ్రి రత్నాకర్‌రావు అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించారని, వారి ఆశయ సాధన కోసం తాము అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు నయీం, నాయకులు మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, బుస రాజేశ్వర్, ఇం ద్రాల హరీష్, తేలు రాజుకుమార్, చెదలు సత్యనారాయణ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి.. సిఈవో మూగ జయశ్రీ



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలకు మరింత నిధులు కేటాయించి, శాస్త్రీయ కోణంలో మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ప్రకృతి పర్యావరణ సంస్థ సిఈవో మూగ జయశ్రీ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం చెల్పూర్ మత్స్య సహకార సంఘం సహకారంతో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి జయశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం (ఎస్ఎఫ్ఎసి) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మండలంలో మత్స్య ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జీవనోపాధి కోసం చేపలపెంపకం, మార్కెటింగ్ విధానం అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో మత్స్యకార ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేస్తున్నామని ఆమె అన్నారు. మత్స్యకారులు దళారి వ్యవస్థ నుండి విముక్తి అయ్యేవిధంగా నియంత్రణలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో మత్స్యకారులకు నేరుగా ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ చేపల పెంపకం పలు రకాల ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల, చేపల నిల్వలకు ప్రత్యేక శిథిలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంఘంలో సభ్యత్వం పొందిన ప్రతి మత్స్యకారుడు ప్రభుత్వ వరంగా లబ్దిపొంది, ఆర్థికంగా బలోపేతం అయి, వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతాదని జయశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గొడుగు సమ్మయ్య, ప్రాజెక్టు ఇంచార్జి పి వినోద్‌కుమార్, పర్యావరణ సంస్థ ప్రతినిధి గంగభవాని, మత్స్యకారుల సంఘం ప్రతినిధులు అల్ల రమేష్, వంజ రమేష్, గువ్వల రవి, చెల్పూర్, కనుకులగిద్దె, పావక్కపల్లి, ఇప్పల్‌నర్సింగాపూర్ మత్స్య సహకార సంఘాలకు చెందిన ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.